# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 21.02.2025 | 24 క్యారెట్లు 86,442.00 | కిలో వెండి 1,07,632.00 | 32 ℃ | సంపుటి:3 | సంచిక:122

www.vishalabharati.com


# విద్యపై కేంద్రం గుత్తాధిపత్యమా?



- రాష్ట్రాలు సామంత రాజ్యాలు కాదు
- దేశ పురోగతికి జీవనాడులు
- ఉమ్మడి జాబితాలోని అంశంపై పెత్తనం చలాయిస్తామంటే కుదరదు
- ప్రజలకు అవసరమైన విద్యావ్యవస్థలను
- రాష్ట్రాలే నిర్మించుకుంటాయి
- జాతీయ ఉన్నత
- విద్య సమ్మేళనంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

విద్య కేంద్రం గుత్తాధిపత్యం కాదని, ఇది ఉమ్మడి జాబితాలోని అంశం అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో జరిగిన జాతీయ ఉన్నత విద్యా సమ్మేళనంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. ఆయా రాష్ట్రాలు వారి ప్రజలకు, వ్యవస్థలకు సరిపోయే విద్యాసంస్థలను, వ్యవస్థలను నిర్మించుకుంటాయని, ఒక రాష్ట్రానికి మరో రాష్ట్రానికి పోలిక ఉండదన్నారు. స్వయం ప్రతిపత్తి లేకుండా నాణ్యమైన విద్యను ఏ రాష్ట్రం అందించలేదన్నారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న అంశాన్ని చర్చలకు పరిమితం కాకుండా అంతా కలిసి నొక్కి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రాలు ఒక ఉమ్మడి లక్ష్యంతో ఐక్యమైనప్పుడు కేంద్రం తప్పక వినాలన్నారు. మీరు బిల్లు చెల్లించాలి కానీ ఫుడ్ ఆర్డర్

..మిగతా 3 లో

బీఆర్ఎస్ పార్టీపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగిన రాజలింగమూర్తి దారుణ హత్య వెనుక మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, బీఆర్ఎస్ అగ్రనాయకత్వం హస్తం ఉందని ఆరోపించారు. గండ్ర వెంకట రమణారెడ్డి కిరాయి గూండాలతో మర్డర్ చేయించారని ఆరోపించారు. గురువారం నాడు మంత్రి కోమటిరెడ్డి గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. 'బీఆర్ఎస్ హయాం నుంచి తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయి. బీఆర్ఎస్ అవినీతిని ప్రశ్నించినందుకు లింగమూర్తిని చంపేశారు. కాళేశ్వరం అవినీతిపై రాజలింగం అనేక కేసులు వేసి పోరాడుతున్నారు. కేసీఆర్, హరీష్ రావుపై రాజలింగం కేసులు వేశాడు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందన్నారు.

# అవినీతిని ప్రశ్నిస్తే చంపేస్తారా..?

## రాజలింగమూర్తి హత్య వెనుక బీఆర్ఎస్



- గండ్ర వెంకటరమణారెడ్డే చంపించాడు
- కేసీఆర్, హరీశ్ అవినీతి బయటపడుతుందనే
- హత్యారాజకీయాలే మీ గ్రాఫా..?
- పదేళ్లు దోచుకొని ఇప్పుడు హత్యలకు దిగుతున్నారా..?
- హరీశ్‌రావుకు కొంచెమైనా మానవత్వం ఉందా..?
- కేసు విచారణను సీబీసీఐడీకి అప్పగించాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

అడ్వకేట్ సంజీవరెడ్డి మృతి అనేక అనుమానాలు ఉన్నాయి. బీఆర్ఎస్ నేత గండ్ర వెంకటరమణారెడ్డి చంపించారని లింగమూర్తి భార్య చెబుతున్నారు. కేసీఆర్, హరీష్‌రావుపై కేసు వేసినందుకే చంపేశారని లింగమూర్తి కూతురు అంటున్నారు. గండ్ర వెంకట రమణారెడ్డిని పోలీసుల ముందు లొంగిపోవాలని కేసీఆర్ ఆదేశించాలి. అవినీతి బయటపడుతుం



దనే హత్యలు చేస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలోనే నడిరోడ్డుపై వామన్ రావు దంపతులను హత్య చేశారు. నిందితుడు ఎవరో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి తెలిసినా ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చారు. లగచర్ల దాడి సూత్రదారుడితో కేటీఆర్ 72 సార్లు మాట్లాడారు. బీఆర్ఎస్ నేతల రాజకీయం ఇలా ఉంటుందన్నారు. రాజలింగమూర్తి భార్య, కూతురు రోదించడం ప్రతి ఒక్కరిని చలింపజేస్తుందని చెప్పారు. కేటీఆర్, కేసీఆర్, హరీశ్ రావుల మాటలు విని గండ్ర వెంకట రమణారెడ్డి

..మిగతా 2 లో



# మిస్‌వరల్డ్ పోటీలపై వివాదం

- హైదరాబాద్‌లో ఎట్టి పరిస్థితుల్లో జరుగనివ్వం
- వీహెచ్‌పీ సంచలన ప్రకటన

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలపై వివాదం రాజుకుంది. వచ్చే మే 4వ తేదీ నుంచి 31 వరకు తెలంగాణ మిస్ వరల్డ్ పోటీలు జరుగనున్నాయి. హైదరాబాద్ వేదికగా గ్రాండ్ ఫినాలేతో పాటు ప్రారంభ, ముగింపు వేడుకలు ఉండబోతున్నాయి. అయితే మిగతా ఈవెంట్స్ కోసం వరంగల్‌లోని రామప్ప, యాదాద్రి, లక్నవరం, అనంతగిరిలను

..మిగతా 2 లో



# రంగనాథ్.. కోర్టు అంటే లెక్కలేదా..?

- మీ ఇష్టానుసారం ప్రవర్తిస్తామంటే కుదరదు
- సెలవు దినాల్లో కూల్చివేతలు చట్టవిరుద్ధం
- మేమంటే ఏంటో తెలిసేలా చేస్తాం
- హైడ్రాపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం

3 లో



మందుబాబులకు

# సర్కారు షాక్

- మద్యం ధరలు పెంపునకు రెడీ
- ధరల పెంపునకు మద్యం కంపెనీల డిమాండ్
- 10 నుంచి 20 శాతం వరకు పెంచే యోచన

..మిగతా 2 లో

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు లక్ష కోట్లు

- అన్యాయం జరిగిందనడం అబద్ధం
- కాంగ్రెస్ నేతలు కళ్లుండి చూడలేని కబోధులు
- కేంద్రంపై దుష్ప్రచారం చేస్తున్నారు
- 6 గ్యారెంటీలపై ప్రజలను డైవర్ట్ చేయడానికే
- బీఆర్ఎస్ కాంగ్రెస్ ఒక్కటే
- కేంద్ర మంత్రి బండి సంజయ్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఈసారి కేంద్ర బడ్జెట్ లో పన్నులు, పథకాల రూపంలో తెలంగాణకు రూ.1.08 లక్షల కోట్లు కేటాయించామని బండి సంజయ్ తెలిపారు. హైదరాబాద్ లోని మెర్క్యురీ హోటల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ లెక్కలు వివరించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరిగిందనడం పచ్చి

..మిగతా 2 లో



# 8 మంది ఐఏఎస్‌ల బదిలీ

- పలువురికి స్థానచలనం, పలువురికి అదనపు బాధ్యతలు
- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ శాంతికుమారి

..మిగతా 2 లో

# కృష్ణా జలాలను దోచేస్తున్న ఏపీ

- చంద్రబాబు దోచేస్తుంటే మీ నోరు పెగలదా?
- మిమ్మల్ని ఎన్నుకున్నది ఎందుకు?
- రేవంత్ రెడ్డి గురు దక్షిణ చెల్లించుకుంటున్నారేమో
- దీనిపై మంత్రి ఉత్తమ్ ఎందుకు మాట్లాడుతలేరు?
- కేంద్రాన్ని, కృష్ణా బోర్డును నిలదీస్తలేరు ఎందుకు?
- అవసరమైతే ఢిల్లీలో ధర్నా చేద్దాం
- మాజీమంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాటాకు మించి కృష్ణా జలాలను వాడుకుంటోందని, రాష్ట్ర సాగు, తాగు నీటి ప్రయోజనాలకు తీవ్ర నష్టం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు

..మిగతా 2 లో

# కేసీఆర్ వల్లే.. ఏపీ నీళ్ల దోపిడీ

- జగన్‌తో స్నేహంగా ఉంటూ అడ్డుకోలేదు
- కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులు కాపాడుతాం
- కేసీఆర్ హయాంలో పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంపు
- అప్పడెందుకు వాళ్లు నోరెత్తలేదు
- హరీశ్ రావు దేనికీ పనికి రాడు
- ప్రాజెక్టు వల్ల నీళ్లు రాలేదు కానీ.. వాళ్ల జేబులు నిండాయి
- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**


ఏపీ ప్రభుత్వం చేస్తున్న జలదోపిడీకి గత బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించిందని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ సచివాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 200 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత బీఆర్ఎస్‌దేనని తీవ్రంగా విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కృష్ణా నది నీటిలో తెలంగాణకు 500 టీఎంసీలు కావాలనే వాదన ప్రారంభించామన్నారు.



పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఉమ్మడి

..మిగతా 2 లో



# అశ్లీల కంటెంట్‌ను తొలగించాలి

- చిన్నారులకు 'ఏ' రేటెడ్ కంటెంట్ అందుబాటులో ఉంచొద్దు
- నైతిక విలువలు పాటించండి
- ఓటీటీలకు కేంద్రం వార్నింగ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

'ఇండియాస్ గాట్ లాటెంట్' కార్యక్రమంలో రణ్‌వీర్ అల్లాబాదియా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఐటీ రూల్స్‌లోని (2021) కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను ఓటీటీలు,

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
21.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
2
vishalabharathi Telugu Daily



# అవినీతిని ప్రశ్నిస్తే చంపేస్తారా..?

తరువాయి భాగం



ఒక మంచి వ్యక్తిని హత్య చేయించారని ఆరోపించారు. ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. హరీష్ రావుకు మానవత్వం ఉందా? అని ప్రశ్నించారు. ''మీ మాజీ ఎమ్మెల్యే రాజలింగమూర్తిని చంపాడని అతని భార్య చెబుతుంటే.. అతడిని పార్టీ నుంచి సస్పెండ్ చేసి, లొంగిపోమని చెప్పకుండా కృష్ణా వాటర్ అని హరీష్ రావు డైవర్ట్ చేస్తున్నాడు'' అని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. అవినీతిని ప్రశ్నిస్తే చంపేస్తారా? అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెద్దపల్లి జిల్లాలో వామనరావు దంపతులను చంపించారని ఆరోపించారు. వరంగల్‌లో ఎంపీడీవోను బీఆర్ఎస్ వాళ్లే హత్య చేశారని అప్పటి సీపీ రంగనాథ్ చెప్పారని అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై బీఆర్ఎస్‌కు చెందిన సురేష్ దాడి చేసిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఇప్పుడు రాజలింగమూర్తిని చంపేశారని... ఇప్పటికేనా బీఆర్ఎస్ హత్య రాజకీయాలు మానుకోవాలని అన్నారు. 15 నెలలుగా బయటకు రాని కేసీఆర్‌కు కాంగ్రెస్ గ్రాఫ్ గురించి ఏం తెలుసు? ఎవరిని అడిగి కాంగ్రెస్ గ్రాఫ్ గురించి చెప్తున్నారు. హత్యా రాజకీయాలకు పాల్పడుతూ.. కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గిందని చెబుతున్నారా? బీఆర్ఎస్ హత్యలు చేయడం తప్ప ఇంకా ఏం చేయగలదు? రాజలింగమూర్తి హత్యను సీరియస్‌గా తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సీబీసీఐడీ విచారణ చేయించాలని సీఎంను కోరుతా. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని కూడా డిమాండ్ చేశారు. ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేసి దోషులను శిక్షించాలి. ఈ కేసును న్యాయమూర్తి సుమోటోగా తీసుకోవాలని మంత్రి అన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు లక్ష కోట్లు

తరువాయి భాగం

అబద్ధమని.. కళ్లుండి చూడలేని, చెవులుండి వినలేని కబోధులు కాంగ్రెస్ నేతలు అని మండిపడ్డారు. 6 గ్యారంటీలపై డైవర్ట్ చేయడానికే కేంద్రంపై దుష్ప్రచారం చేస్తున్నారని.. విమర్శించారు. తెలంగాణలోని గ్రామాలు, పట్టణాల వారీగా కేంద్రం ఏం చేసిందో, రాష్ట్రం ఏం చేసిందో చర్చించడానికి సిద్ధమా అని కాంగ్రెస్‌కు బండి సంజయ్ సవాల్ చేశారు. తెలంగాణకు కేంద్రం ఏమిచ్చిందో? ఎవరు అన్యాయం చేశారో బహిరంగ చర్చకు మేం సిద్ధమన్నారు. ప్రధాని హోదాకు గౌరవం ఇవ్వకుండా అవాకులు పేలడం సరికాదన్నారు.

**బీఆర్ఎస్ కాంగ్రెస్ కుమ్మక్కు**

ఏపీతో కుమ్మక్కై తెలంగాణకు అన్యాయం చేసిన మొట్టమొదటి ద్రోహి కేసీఆర్ అన్నారు. ఎస్సెల్బీసీ ప్రాజెక్టు కట్టకుండా జాప్యం చేసింది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలేనని ఈ రెండు పార్టీలు తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ చీకటి మిత్రులు.. కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ కేసు, ఫార్ములా ఈ రేస్ కేసులేమయ్యాయని బండి సంజయ్ ప్రశ్నించారు. ఢిల్లీకి పోయి కాంప్రమైజ్ అయిన మాట నిజం కాదా? మాపై కేసులు పెట్టొద్దు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి బీజేపీని అడ్డుకుందామని కేసీఆర్ ప్రతిపాదించారన్నారు. కాంగ్రెస్ కు అనుకూలంగా ఉండేందుకే అభ్యర్థులను నిలబెట్టకుండా కేసీఆర్ లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు.

**హత్యపై విచారణ చేయించాలి**

భూపాలపల్లి రాజలింగమూర్తి హత్యపై విచారణ జరిపి నిజాయితీ నిరూపించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. ఒక వ్యక్తిని ప్రాణం తీయడమంటే అంతకంటే దుర్మార్గం ఇంకోటి లేదు హతుడి భార్య చేస్తున్న ఆరోపణలపై లోతైన విచారణ జరపాలని.. ఎంక్వైరీ కాకముందే ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం సరికాదన్నారు.

# కేసీఆర్ వల్లే.. ఏపీ నీళ్ల దోపిడీ

తరువాయి భాగం



మహబూబ్‌నగర్ జిల్లా అద్భుతంగా ఉండేదని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. జగన్‌తో స్నేహంగా ఉంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏపీ చేస్తున్న జలదోపిడీకి సహకరించారన్నారు. జగన్ పోతిరెడ్డిపాడు కెపాసిటీ పెంచుతున్నా, అక్రమంగా ముచ్చుమర్రి నిర్మాణం చేపట్టినా కేసీఆర్ నోరెత్తలేదని మండిపడ్డారు.

**ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు**

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై రూ.25 వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. కృష్ణా జలాలను ఏపీ ప్రభుత్వం అధికంగా వాడుకుంటున్న విషయాన్ని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. సీతారామ ప్రాజెక్టుకు 67 టీఎంసీల అనుమతిని తామే సాధించినట్లు స్పష్టం చేశారు. సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు కూడా అనుమతులు సాధించామన్నారు.

**కమీషన్ల కోసమే అధిక వడ్డీలకు అప్పులు**

మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణం, కుంగిపోవటం బీఆర్ఎస్ పాలన కాలంలోనే జరిగిందని, మేడిగడ్డ బ్యారేజీ కుంగడంపై కేసీఆర్ ఎప్పుడూ నోరు కూడా విప్పలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. మేడిగడ్డ డిజైన్, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని జాతీయ డ్యామ్ సేఫ్టీ కమిటీ చెప్పిందని, ఎవరైనా ప్రాజెక్టుల కోసం దీర్ఘకాలిక, తక్కువ వడ్డీకి రుణాలు తెస్తారా అని ప్రశ్నించారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ల కక్కుర్తి కోసం అడ్డగోలుగా ఎక్కువ వడ్డీకి అప్పులు తెచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే కృష్ణా జలాల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగినట్లు ఆయన ఆరోపించారు.

పదేళ్లపాటు కనీసం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ నిర్మాణాన్ని కేసీఆర్ పట్టించుకోలేదని, కృష్ణా జలాలను జగన్ ప్రభుత్వం బేసిన్ అవతలకు తరలిస్తుంటే చూస్తు ఉన్నారని మంత్రి ఉత్తమ్ అన్నారు. కృష్ణా జలాల్లో కేటాయింపులు చెరో సగం చేయాలని వాదన తానే మొదలుపెట్టినట్లు తెలిపారు. తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని గతంలో కేసీఆర్ ఒప్పుకుని వచ్చారని ఆరోపించారు. గతంలో శ్రీశైలం ప్రాజెక్టు అట్టడుగు నుంచి కూడా రోజుకో టీఎంసీని ఏపీ తరలించుకుపోతుంటే కేసీఆర్ నోరెత్తలేదని మండిపడ్డారు.


మాజీ మంత్రి హరీశ్ రావుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫైర్ అయ్యారు. హరీశ్ ఇరిగేషన్ మినిస్టర్ గా కాదు..అసలు దేనికి పనికిరాడని విమర్శించారు. తాము 12 గంటలకు మీటింగ్ అనగానే ముందే వచ్చి హరీశ్ మాట్లాడిపోయారని ధ్వజమెత్తారు. పదేళ్లు రాష్ట్రాన్ని ఏలి.. తెలంగాణను మోసం చేశారని ఆరోపించారు ఉత్తమ్.

# మిస్‌వరల్డ్ పోటీలపై వివాదం

మొదటిపేజీ తరువాయి:పరిశీలిస్తున్నారు. ఇక తెలంగాణలో అందాల పోటీల నిర్వహణను అడ్డుకుంటామని వీహెచ్‌పీనేతలు హెచ్చరికలు జారీ చేశారు. పవిత్రమైన ఆలయాలు ఉన్నచోట అందాల పోటీలు నిర్వహించడం సరికాదని.. ఎట్టి పరిస్థితుల్లో జరుగనివ్వమని స్పష్టం చేశారు. మరోవైపు గతంలోనూ భారత్‌లో ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించారు. 1996, 2024లో ముంబై వేదికగా పోటీలు నిర్వహించారు. తాజాగా.. మరోసారి భారత్ ఆతిథ్యం ఇవ్వడంతో పాటు తెలంగాణ వేదికగా జరుగుతుండటం చర్చనీయాంశం అయింది. తెలంగాణ వేదికగా 72వ మిస్‌వరల్డ్ పోటీలను నిర్వహించనుండటం చాలా ఆనందంగా ఉందన్నారు తెలంగాణ పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా 140 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. ఈ పోటీలపై స్మితా సభర్వాల్(Smita Sabharwal) మాట్లాడుతూ.. ఎంతో శ్రమించి ప్రపంచ సుందరి పోటీలను తెలంగాణకు తీసుకువస్తున్నాం.. తెలంగాణ ప్రత్యేకతల్ని వివరించాం.. అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# వైద్యులకు అవార్డులివ్వడం అభినందనీయం

- కరోనా టైంలో వారి సేవలు మరువలేనివి
- వైద్యరత్న అవార్డులందిస్తున్న జేఎంజీ గ్రూప్ కృషి ప్రశంసనీయం
- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- రైజింగ్ తెలంగాణ సీఎస్ఆర్ అవార్డ్స్ పోస్టర్ ఆవిష్కరణ
- నాలుగు రంగాల నుంచి నామినేషన్ల ఆహ్వానం




విశాలభారతి, స్టేట్ బ్యూరో: విద్య , వైద్య , వ్యాపార, స్త్రీ శక్తి రంగాల్లో విశిష్ట సేవలందించిన వారందరికీ రైజింగ్ తెలంగాణ CSR అవార్డ్స్ ను ఇచ్చి సత్కరించడం ఎంతో విశేషమని, ఇప్పటికే నాలుగు పర్యాయాలు వైద్యరత్న అవార్డులను అందించిన JMG గ్రూప్స్ కృషి ప్రశంశనీయమని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కొనియాడారు. గురువారం నాడు జూబ్లీహిల్స్ లోని తన కార్యాలయంలో 2025 సంవత్సరానికి సంబంధించి రైజింగ్ తెలంగాణ CSR అవార్డ్స్ వాల్ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. కరోనా సమయంలో వైద్యుల సేవలు మరువలేనివని, అలాంటి వైద్యులకు ఇలాంటి అవార్డులను అందిచడం అభినందనీయమన్నారు, అనంతరం JMG, Hadhyas Media C.E.O జగన్నాథం మాదిరెడ్డి మాట్లాడుతూ.. 2015 నుండి విద్య , వైద్య , వ్యాపార, స్త్రీ శక్తి రంగాలలో విశిష్ట సేవలు అందించిన ఆయా రంగాలకు చెందిన వారిని ఘనంగా సత్కరించామన్నారు. 5వ సారి కూడా ఈ అవార్డుల ప్రక్రియను కొనసాగిస్తున్నామన్నారు. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియను మొదలుపెట్టామని ఏప్రిల్ 20 వరకు నామినేషన్లను స్వీకరిస్తామన్నారు. ఏప్రిల్ 30 న రైజింగ్ తెలంగాణ CSR అవార్డులను మంత్రి దామోదర రాజనర్సింహ చేతులమీదుగా అందజేస్తామని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో JMG గ్రూప్స్ డైరెక్టర్స్ పవన్, ఐకానిక్ ఎండీ శ్రీనివాస్ గౌడ్, RPA ఫౌండర్ , జనరల్ సెక్రెటరీ కె.శివకుమార్, గ్లోబల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్ కట్ట సునీల్, రాచకొండ ఫార్ట్యూన్ ఇన్‌ఫ్రా డైరెక్టర్స్ భాగీ రెడ్డి, గంగాధర్ రెడ్డి, సుధాకర్ యాదవ్, విశ్వ, తదితరులు పాల్గొన్నారు.

# ..సర్కారు షాక్

విశాలభారతి, స్టేట్ బ్యూరో: మద్యం ప్రియులకు మరో షాక్ ఇవ్వడానికి సిద్ధమైంది తెలంగాణ ప్రభుత్వం. త్వరలో మద్యం ధరలు పెంచడానికి సిద్ధమైంది. గడచిన నాలుగేళ్లుగా మద్యం ధరలు పెరగలేదు. దీంతో సదరు మద్యం కంపెనీలు మద్యం ధరలు పెంచాలని ఒత్తిడి తీసుకువస్తున్నాయి. అయితే మద్యం పెంపకాలపై ప్రభుత్వం హైకోర్టు మాజీ న్యాయమూర్తితో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తొలిసారి జూలై 18వ తేదీన సమావేశమైంది. జులై 25వ తేదీ లోగా కంపెనీలు మద్యం సరఫరా కోసం ధరలు కోట్ చేయాలని సర్క్యులర్ జారీ చేసింది. ఆ తర్వాతి రోజే సీల్డ్ కవర్లు తెరిచి కంపెనీలు కోట్ చేసిన ధరలను కమిటీ చూసింది. మద్యం సరఫరాకు 91 కంపెనీలు ముందుకు వచ్చాయని.. బీరు, బ్రాండీ, విస్కీ, రమ్, వైన్, ఫారిన్ లిక్కర్ సహా మొత్తం 1032 బ్రాండ్లకు ధర కోట్ చేశాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. వీటిలో అత్యంత ప్రజాదరణ కలిగిన బీర్ల కంపెనీతో పాటు సోమ్ డిస్టిలరీ, కర్ణాటక, గోవా, మహారాష్ట కంపెనీలు, హైదరాబాద్ కంపెనీలు కూడా ఉన్నాయి.అయితే మద్యం మార్కెట్ లో దాదాపు 60 శాతం వాటా ఉన్న యూబీ బీర్ల కంపెనీ.. తమకు ప్రస్తుతం చెల్లిస్తున్న బేసిక్ ధర మీద కనీసం 33 శాతం అదనంగా చెల్లించాలని కోట్ చేసింది. ఇదే డిమాండ్‌ను ఇతర కంపెనీలు చేస్తున్నాయి. అయితే 2023లోనే బేసిక్ ధర పెంచాలని మద్యం కంపెనీలు కోరగా అప్పటి ప్రభుత్వం తిరస్కరించింది. ఇప్పటికే మద్యం ధరల పెంపునకు సంబంధించి రూ.10 నుంచి రూ.20 వరకు పెంచే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

**క్వార్టర్ బాటిల్‌పై రూ.20 పెరిగే చాన్స్**

బీరు ధరలు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు బ్రాందీ, విస్కీ, రమ్, వైన్, విదేశీ స్కాచ్ (ఐఎఫ్ఎమ్ఎల్) మద్యం రకాల ధరల పెంపునకు ప్రయత్నాలు ప్రారంభించింది. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ధరల నిర్ణయ కమిటీ మద్యం ధరలను 15 శాతం నుంచి 20 శాతం మేరకు పెంచవచ్చని సూచిస్తూ నివేదిక ఇచ్చినట్టు తెలిసింది. 180 ఎంఎల్ ఉండే క్వార్టర్ చీప్ లిక్కర్ ధర రూ.110 ఉంది. దీనిపై మరో రూ.20 వరకు పెరిగే అవకాశముంది. చీప్ లిక్కర్ మొదలుకొని మీడియం, ప్రీమియం, విదేశీ దిగుమతి మద్యం వరకు అన్ని రకాల బ్రాండ్ల మీద ధరలు పెంచటానికి ప్రభుత్వం సిద్ధమైనట్టు తెలుస్తున్నది. కసరత్తు చేసిన ప్రైస్ ఫిక్సేషన్ కమిటీ 15% నుంచి 20% వరకు ధరలు పెంచవచ్చని నివేదిక రూపొందించినట్టు సమాచారం. త్వరలోనే మద్యం ధరలు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రకటించవచ్చని తెలిసింది.

# కృష్ణా జలాలను దోచేస్తున్న ఏపీ

తరువాయి భాగం



కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమేనని, రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది కాబట్టే ఏపీ ఇష్టం వచ్చినట్లు నీటిని తరలించుకుపోతోందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లేనందువల్ల, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉన్నందువల్ల నీటిని తరలించుకునేందుకు చంద్రబాబుకు సులువు అయిందని, ఇష్టం వచ్చినట్లు జలదోపిడీ జరుగుతున్నా ప్రశ్నించాల్సిన ముఖ్యమంత్రి పరోక్షంగా సహకరిస్తున్నారని ఆరోపించారు.

**గురుదక్షిణ చెల్లిస్తున్నారా..?**


రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు మధ్య పరోక్ష సంబంధం, గురు దక్షిణ చెల్లించుకుంటున్నారేమోనని, కేసీఆర్ ప్రతినిత్యం సమీక్ష చేసేవారని ఇప్పుడు సీఎం, మంత్రి కనీసం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తెలంగాణ ఇప్పటికే నష్టపోయిందని, ఇప్పటికైనా కళ్లు తెరవాలని అన్నారు. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకున్నారని, సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలని, హైదరాబాద్ సహా చాలా జిల్లాల తాగునీటి అవసరాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి ఏపీకి నీరు ఆపేలా చూడాలన్న ఆయన కృష్ణా బోర్డు కార్యాలయం ముందు, దిల్లీలో ధర్నా చేద్దామని, తామూ వస్తామని హరీశ్ రావు తెలిపారు. సాగర్ కుడి కాల్వ, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు నుంచి నీరు వెళ్లకుండా అడ్డుకోవాలని అన్నారు. ఈ ఏడాది ఇవాల్టి వరకు కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం జరగలేదని, రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదని ఆక్షేపించారు.

**కేంద్ర మంత్రులు ఏం చేస్తున్నారు..?**

కృష్ణా బోర్డు కేంద్రం నియంత్రణలో ఉందా? ఏపీ నియంత్రణలో ఉందా? అన్న అనుమానం కలుగుతోందన్న ఆయన కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బీజేపీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎంపీలు ఉండి ఏం లాభమన్న ఆయన కేంద్ర మంత్రిగా ఉండి నీళ్లు తెస్తారా? చంద్రబాబుకు వత్తాసు పలుకుతారా అని మండిపడ్డారు. రాష్ట్రం కోసం ఉపయోగపడని పదవులు ఎందుకు? సందర్భాన్ని బట్టి స్పందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవ చూపి తెలంగాణ ప్రయోజనాలు కాపాడేలా చూడాలని కోరారు. నాగార్జున సాగర్ నుంచి సీఆర్పీఎఫ్ బలగాలు ఉపసంహరించాలని, లేదంటే శ్రీశైలంలో కూడా పెట్టాలని హరీశ్ రావు పేర్కొన్నారు.

**మోదీ ఇంటి ముందు ధర్నా చేద్దాం**

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రాన్ని కోరడం కాదు, ఇప్పుడు పోతున్న నీటి గురించి మాట్లాడాలని, కేంద్ర మంత్రి ఇంటి ముందు ధర్నా చేస్తే బాగుంటుందని సూచించారు. అవసరమైతే అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని, ప్రధాని మోదీ, కేంద్ర జలవనరుల శాఖ మంత్రి ఇంటి ముందు ధర్నా చేద్దామని హరీశ్ రావు కోరారు.




# 8 మంది ఐఏఎస్‌ల బదిలీ

- పలువురికి స్థానచలనం, పలువురికి అదనపు బాధ్యతలు
- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ శాంతికుమారి

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణ రాష్ట్రంలో మరోసారి ఉన్నతాధికారుల బదిలీ జరిగింది. ఎనిమిది మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సహకార కమిషనర్, మార్కెటింగ్ డైరెక్టర్‌గా కె. సురేంద్రమోహన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆరోగ్యశ్రీ సీఈవో ఎల్.శివకుమార్‌ను జీఏడీలో రిపోర్టు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

**బదిలీ అయిన అధికారుల వివరాలు.,**

ఆరోగ్యశ్రీ సీఈవోగా ఆర్.వీ. కర్ణన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. వాణిజ్య పన్నుల డైరెక్టర్‌గా కె.హరిత నియమితులయ్యారు. విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా యాస్మిన్ బాషాకు అదనపు బాధ్యతలు అప్పగించారు. తెలంగాణ ఫుడ్స్ ఎండీగా కె.చంద్రశేఖర్ రెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగించారు. వనపర్తి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ నారాయణపేట అదనపు కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. టెక్స్ టైల్స్, హ్యాండ్లూమ్స్ డైరెక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి మాతృసంస్థకు బదిలీ అయ్యారు.

# అశ్లీల కంటెంట్‌ను తొలగించాలి

మొదటిపేజీ తరువాయి

సామాజిక మాధ్యమాలు తప్పనిసరిగా పాటించాలని కేంద్రం హెచ్చరించింది. చిన్నారులకు 'ఎ' రేటెడ్ కంటెంట్ అందుబాటులో లేకుండా చూడాలని ఆదేశించింది. సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ గురువారం ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. 'ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు, సోషల్ మీడియాలోని అశ్లీల, అసభ్యకరమైన కంటెంట్‌లపై ఫిర్యాదులు అందాయి. ఐటీ రూల్స్‌లోని (2021) కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను సామాజిక మాధ్యమాలు, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు తప్పనిసరిగా పాటించాలి. ఈ నిబంధనలు ఉల్లంఘించే ఏ కంటెంట్‌ను ప్రసారం చేయకూడదు. వయస్సు ఆధారిత కంటెంట్ అందుబాటులో ఉండాలి. స్వీయ నియంత్రణ కలిగిన ఓటీటీలు నైతిక విలువలను పాటించాలి' అని ఆ ప్రకటనలో పేర్కొంది. ఐజీఎల్‌లో పాల్గొన్న ఓ వ్యక్తిని తల్లిదండ్రుల గురించి, శృంగారం పైన ప్రశ్నించడంతో ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియాపై తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. అతడి వ్యాఖ్యలపై పలువురు పార్లమెంటు సభ్యులు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సమయ్ రైనా షోలో రణ్‌వీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. దాంతో అతడిపై పలు రాష్ట్రాల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వాటిపై ఇటీవల యూట్యూబర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు అన్నింటినీ క్లబ్ చేయాలని ఓ పిటిషన్‌లో పేర్కొన్నాడు. విచారణలో భాగంగా సుప్రీంకోర్టు అల్హాబాదియా వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే సామాజిక మాధ్యమాల్లో అశ్లీల కంటెంట్‌ను నియంత్రించడానికి ఏవైనా చర్యలు తీసుకొనే యోచనలో ఉన్నారా..? అని సుప్రీం కేంద్రాన్ని ప్రశ్నించింది. దీనిపై వివరణ ఇవ్వాలని నోటీసులు సైతం జారీ చేసింది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
21.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


# విద్యపై కేంద్రం గుత్తాధిపత్యమా?



తరువాయి భాగం

చేయలేరన్న త రహాలో యుజిసి కొత్త నిబంధనలు ఉన్నాయని భట్టి అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, రా ష్ట్ర ప్రజల పక్షాన సమ్మేళనానికి హాజరైన వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నా నన్నారు. ఈ చర్చ ఎంతో విలువైనదిగా సీఎం రేవంత్ రెడ్డి భావించి, వారు ఈ సమ్మేళనానికి రాలేకపోయినప్పటికీ రాష్ట్రాలు తమ సొంత విద్య భవిష్యత్తును రూపొందించుకోవడంలో స్వయం ప్రతిపత్తి కోసం బలమైన వాదన వినిపించేందుకు నన్ను పంపారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సమ్మేళనం లో యూజీసీ ముసాయిదా నిబంధనల ప్రభావం, రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి, తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగంలో చేపట్టిన కార్యక్రమాల గురించి డిప్యూటీ సీఎం ముందుగా ప్రసంగించి ఆ తర్వాత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీలకు నిధులు సమకూర్చడంతో పాటు నిర్వహించాలని మాత్రమే కేంద్రం భావిస్తు వైస్ ఛాన్సలర్ల నియామకాల నుంచి అడ్మిషన్ల వరకు కీలకమైన నిర్ణయాల్లో రాష్ట్ర ప్రభుత్వ పాత్రను తొలగిస్తున్నారని వివరించారు. ఇది ఇలాగే కొనసాగితే రాష్ట్రాలు భవనాలు ప్రారంభించే రిబ్బన్ కటింగ్ అధికారానికి మాత్రమే పరిమితమవుతాయన్నారు.

**రాష్ట్రాలు దేశ పురోగతికి జీవనాడి**

రాష్ట్రాలు కేవలం పరిపాలన విభాగాలుగా మాత్రమే కాదని, అవి ఈ దేశ పురోగతికి జీవనాడి వంటివి అన్నారు. ఒక రాష్ట్ర విద్యార్థుల నాడి, అక్కడ యువత ఆకాంక్షలు, అధిగ మించాల్సిన ప్రత్యేక సవాళ్లు ఆ రాష్ట్రాలకే తెలుస్తాయన్నారు. విద్యావ్యవస్థను ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేము, దానిని అవసరమైన చోట పెంపొందించాలి, రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా విధానాలను రూపొందించాన్నారు. సహకారం అంటే బలవంతం కాదు సంప్రదింపులు అని అర్థం, కేంద్రం నిజంగా సహకార సమాఖ్య వాదాన్ని విశ్వసిస్తే చర్చించాలి అన్నారు. రాష్ట్రాలు సహాయాన్ని అడగడం లేదు మన సరైన పాత్రను నొక్కి చెబుతున్నామని అన్నారు. రాష్ట్రాలు ఐక్యంగా గళం విప్పితే ఆ ప్రతిధ్వనులు ఎంత దూరమైనా చేరుతాయని చరిత్ర మనకు చెబుతుందని వివరించారు. విద్య అంటే మనసులను తెరవడానికి మార్గం, తలుపులు మూసి వేయడానికి కాదు, స్వయం ప్రతిపత్తి, సుపరిపాలన ద్వారా మనకు మాత్రమే కాదు రాబోయే తరాలకు కూడా తెరిచి ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు.

**స్వయం ప్రతిపత్తిని గౌరవించాలి..**

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలు, ఫలితాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డిప్యూటీ సీఎం వివరించారు. విద్య , ఆరోగ్య రంగాల్లో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని కేంద్రం గౌరవించాలని తెలిపారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి పై అత్యున్నత న్యాయస్థానం రాజస్థాన్ వర్సెస్ భారతీయ యూనియన్ కేసులో భారతదేశం ఒక సమాఖ్య రాజ్యాంగ ఉందని పేర్కొన్న అంశాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో వివరించారు. కేశవానంద భారతి వర్సెస్ కేరళ రాష్ట్రం కేసులో 'సమాఖ్య వ్యవస్థ భారత రాజ్యాంగంలోని ప్రామాణిక లక్షణం అని పేర్కొన్న సందర్భాన్ని డిప్యూటీ సీఎం సమ్మేళనంలో ఉదహరించారు. యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల నియామకం, సెర్చ్ కమిటీలో రాష్ట్ర ప్రభుత్వ పాత్రను తొలగించడం, వైస్ ఛాన్సలర్ల అర్హత ప్రమాణాలను మార్చడం ఆందోళనకర అంశం అన్నారు. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష తప్పనిసరి చేయడం మూలంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అయ్యే అవకాశం ఉంటుందన్నారు. యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల నియామకం, సెర్చ్ కమిటీలో రాష్ట్ర ప్రభుత్వ పాత్రను తొలగించడం, వైస్ ఛాన్సలర్ల అర్హత ప్రమాణాలను మార్చడం ఆందోళనకర అంశమన్నారు. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష తప్పనిసరి చేయడం మూలంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అయ్యే అవకాశం ఉంటుందన్నారు.

**హైదరాబాద్‌లో తదుపరి సమావేశం..**

భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు కలిసి నిజమైన సమాఖ్య ఆత్మకు రూపం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తదుపరి సమావేశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్లో నిర్వహించేందుకు సిద్ధంగా ఉందని తద్వారా రాష్ట్రాల తరపున కార్యాచరణ ప్రణాళిక రూపొందించే అవకాశం ఉంటుందని తెలిపారు. భారత దేశ ప్రజాస్వామిక లక్షణమే వైవిధ్యం అని, ఈ ప్రాథమిక లక్షణాన్ని దెబ్బతీయకూడదన్నారు. సరైన మార్గాన్ని ఎంచుకునే అవకాశం రాష్ట్రాలకు ఉందని, సరైన నిర్ణయం తీసుకోకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సమ్మేళనం లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.ఈ సమ్మేళనంలో కేరళ సీఎం. పినరయి విజయన్, కేరళ ఉన్నత విద్య శాఖ మంత్రి ఆర్. బిందు, కర్ణాటక మంత్రి ఎం.సీ. సుధాకర్ అవారే, తమిళనాడు నుంచి తిరుగోవి చేజియాన్, పంజాబ్ నుండి సర్దార్ హరోజ్ సింగ్ తోపాటు ప్రముఖ విద్యావేత్తలు పాల్గొన్నారు.

# రంగనాథ్.. కోర్టు అంటే లెక్కలేదా..?

- మీ ఇష్టానుసారం ప్రవర్తిస్తామంటే కుదరదు
- సెలవు దినాల్లో కూల్చివేతలు చట్టవిరుద్ధం
- మేమంటే ఏంటో తెలిసేలా చేస్తాం
- హైడ్రాపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం




విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మహానగరంలో విపత్తుల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్(హైడ్రా)పై తెలంగాణ హైకోర్టు మరోసారి తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేసింది. ఇష్టానుసారం కూల్చివేతలు చేపడతారా? అంటూ మండిపడింది. ఈ క్రమంలో తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది.

హైడ్రా కూల్చివేతల వ్యవహారంపై దాఖలైన పిటిషన్‌పై గురువారం విచారణ సందర్భంగా జస్టిస్ కె.లక్ష్మణ్ తీవ్రంగా స్పందించారు. "మీ ఇష్టం వచ్చినట్లు కూల్చివేతలు చేపడతారా? సెలవు దినాల్లో కూల్చివేతలు చట్టవిరుద్ధమని చెప్పినా నిబంధనలు పాటించరా? న్యాయస్థానం ఆదేశాలంటే లెక్కలేకుండా వ్యవహరిస్తే.. అది తెలిసేలా చేస్తాం అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది.

గత విచారణ సందర్భంగా ఇచ్చిన ఆదేశాలతో హై కోర్టుకు హాజరైన హైడ్రా ఇన్స్‌పెక్టర్ రాజశేఖర్ పైనా ధర్మాసనం మండిపడింది. పోలీస్ శాఖను నుంచి డిప్యూటేషన్‌పై వచ్చినంత మాత్రాన అక్కడ వ్యవహరించినట్లు ఇక్కడ ఉంటామంటే కుదరదు అని మందలించారు. మరోసారి ఇలాగే జరిగితే మీపై చర్యలకు డీజీపీకి ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఆక్రమణల స్వాధీనానికి, అక్రమ భవనాల కూల్చివేతకు మేం వ్యతిరేకం కాదన్న జస్టిస్ కే లక్ష్మణ్.. ఏది చేసిన చట్టపరంగా ఉండాలని సూచించారు. అలాగని ఇష్టం వచ్చినట్లు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అనంతరం విచారణను వాయిదా వేశారు.

## కృష్ణా జలాలను దోచేస్తున్న ఏపీ

**తరువాయి భాగం:** వ్యవహరిస్తోందని మాజీమంత్రి హరీశ్ రావు ఆక్షేపించారు. సోయి లేని ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఎంత నష్టం జరుగుతుందో అర్థం అవుతోందని, నీళ్ల మంత్రి నీళ్లు నములుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ తెలంగాణ భూములకు నీరు పారిస్తే, కాంగ్రెస్ నీళ్లు నములుతోందని ఎద్దేవా చేశారు. సాగర్ కుడి కాల్వ నుంచి రోజూ పది వేల క్యూసెక్కులు మూడు నెలలుగా పోతున్నా పట్టించుకోవడం లేదన్న ఆయన తెలంగాణ నీటి ప్రయోజనాలు కాంగ్రెస్‌కు పట్టవా అని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం తెలంగాణకు పెనుశాపంగా మారిందని, కేంద్రాన్ని అడిగే ధైర్యం లేదు, ఏపీ సీఎం చంద్రబాబును అడిగే దమ్ము లేదని అన్నారు. ప్రతిపక్షాలను బాగా విమర్శిస్తారు కానీ, కేంద్రాన్ని అడిగే పరిస్థితి లేదని హరీశ్ రావు మండిపడ్డారు. నీటి తరలింపు ముమ్మాటికీ




# అప్రూవ్ కాదు... అప్లయ్ చేసిన లే అవుట్

- విజయ్స్ జేబీ ఇన్‌ఫ్రా నిర్మాణ సంస్థ రియల్ బాగోతం
- అనుమతులు రాకున్నా... యథేచ్ఛగా క్రయవిక్రయాలు

విశాలభారతి, హైదరాబాద్ :

చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట్ కేంద్రంగా రియల్ ఎస్టేట్ లావాదేవీలు నిర్వహిస్తున్న విజయ్స్ జేబీ ఇన్‌ఫ్రాకు ఎలాంటి అనుమతులు రాకున్న కాగితాలపై రంగుల ప్రాజెక్టులను చూపి క్రయవిక్రయాలు జరుపుతోంది. ఎప్పుడూ అనుమతులు వచ్చిన గ్రామ పంచాయతీ లే అవుట్లను డీటీసీపీ పేరిట కట్టబెట్టేస్తోంది. ఇదేంటనీ అడిగితే... పక్కనే మరో 100 ఎకరాల్లో డీటీసీపీ అనుమతులతో అనుబంధ లే అవుట్ వస్తుందని బుకాయిస్తోంది. కేవలం అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నా... ఆ సంస్థకు ఇప్పటివరకు ఎలాంటి అప్రూవల్స్ రాకున్నా, రేరా ఆమోదం లేకున్నా అడ్డికి పావు శేరు చొప్పున విక్రయించి చేతులు దులుపుకోంటుంది. తాజాగా ఆ సంస్థ చేస్తున్న మోసాలపై పెద్ద ఎత్తున్న చర్చ జరుగుతున్న నేపథ్యంలో... ఆ రియల్ ఎస్టేట్ సంస్థ చేపట్టిన ప్రాజెక్టులు, చౌటుప్పల్ కేంద్రంగా క్రయవిక్రయాలు జరుపుతున్న వెంచర్ వివరాలపై అధ్యయనం చేసింది. ఇందులో ఆ సంస్థ దరఖాస్తు మాత్రమే చేసుకుందనీ, ఇప్పటివరకు ఎలాంటి అనుమతులు లేవని, పూర్తి స్థాయి అనుమతులు లేకుండా రేరా గుర్తింపు కూడా ఇవ్వడానికి వీలు ఉండదనీ ఉన్నతాధికారుల వివరణతో అసలు విషయం బట్టబయలైంది.

నిర్మాణ రంగంలో గత పదేళ్లుగా వేలాది ప్లాట్లను విక్రయిస్తున్నామని చెప్పుకుంటున్న విజయ్స్ జేబీ ఇన్‌ఫ్రా గ్రూప్ ఇప్పటివరకు కేవలం నాలుగు ప్రాజెక్టులను మాత్రమే చేపట్టింది. ఇందులో మూడు ప్రాజెక్టులు పూర్తి కాగా, ఒకటి నిర్మాణ దశలో ఉంది. ప్రస్తుతం చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట్ గ్రామంలో డీటీసీపీ అనుమతులతో ప్రాజెక్టును డెవలప్ చేస్తున్నామని చెప్పుకుంటున్న సంస్థ... గడిచిన కొంత కాలంగా ప్రీ లాంచ్ వ్యవహారాలను గుట్టుగా నిర్వహిస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా, వందలాది ఎకరాల విస్తీర్ణంలో తక్కువ ధరలో డెవలప్ చేసిన ఓపెన్ ప్లాట్ల పేరిట వందలాది ప్లాట్లను మార్కెట్లోకి విక్రయిస్తోంది. ఆధునాతన సౌలతులతో నిర్మిస్తున్నామని చెప్పుకుంటూ విల్లా ప్లాట్లను అమ్ముతున్నా... ఇప్పటివరకు విజయ్స్ జేబీ ఇన్‌ఫ్రా గ్రూప్ టెర్రా గ్రీన్ హిల్స్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేకపోవడం కొసమెరుపు.

**కలర్ ఫుల్ బ్రోచర్లతో బురిడీ...**

హైదరాబాద్ శివారులన్నీ ఓపెన్ ప్లాట్లకు ప్రధాన కేంద్రాలుగా ఉన్నాయి. భవిష్యత్ అవసరాలకు, పెట్టుబడి పెరుగుదలకు అవకాశం ఉంటుందని చాలా మంది ఓపెన్ ప్లాట్లను కొనుగోలు చేసే వారి సంఖ్య గడిచిన ఐదారేళ్లుగా ఎక్కువగా ఉంది. ఇదే రియల్ ఎస్టేట్ కంపెనీలకు వరంగా మారింది. కొనుగోలుదారులకు తక్కువ ధరలో సకల సదుపాయాలతో డెవలప్ చేసినట్లుగా చెప్పుకుంటూనే... ఎలాంటి అనుమతులు లేకుండా, జీపీ అనుమతులు, రేరా ఆమోదం పేరిట క్రయవిక్రయాలు జరిపే కంపెనీల్లో పుట్టగొడుగుల్లా వెలిశాయి. అలాంటి వందలాది వెంచర్లు ప్రస్తుతం మార్కెట్లో చెలామణి అవుతున్న తరుణంలో... ఆశ పడి డబ్బులు పెట్టామంటే... చేతులు కాలినట్లుగా భావించాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. అలా ఎంతో మంది కొనుగోలుదారులు నష్టపోయి, పైసా పైసా కూడబెట్టిన మొత్తాన్ని చేజార్చుకున్నవారు ఎంతో మంది ఉన్నారు. ముఖ్యంగా ప్రీ లాంచ్ అమ్మకాలు అక్రమం అని తెలిసినా... తక్కువ ధరకే విక్రయిస్తున్నామని అమాయకులైన పేద, మధ్యతరగతి వర్గాలకు కట్టబెట్టేస్తున్నాయి. అలాంటి సంస్థల్లో విజయ్స్ జేబీ ఇన్ ఫ్రా గ్రూప్ ఒకటి. గతంలోనూ ఈ సంస్థ మరో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ బ్రాండింగ్ లోగోను కాపీ చేసి, ఆ కంపెనీలో అనుబంధ సంస్థ పేరిట గతంలోనూ క్రయవిక్రయాలు జరిపిన నేపథ్యం ఉంది. ఇలాంటి మోసాలకు పాల్పడుతుందని తెలిసి ప్రముఖ కంపెనీ రంగారెడ్డి జిల్లా పరిధిలో పలుమార్లు పోలీసు ఫిర్యాదులతోపాటు, కేసులు కూడా నమోదు చేసింది. అయినా అదే తీరుగా జేబీ పేరిట ప్రాజెక్టులకు అనుమతులు ఉన్నాయని, అసలు కంపెనీలో భాగస్వామ్యం ఉందని చెప్పుకుంటూ ఇంతకు ముందుకు కూడా క్రయవిక్రయాలు చేసినట్లుగా ఫిర్యాదులో పేర్కొన్నారు. తాజాగా ఎలాంటి అనుమతులు లేకుండా తూప్రాన్పేట్ టెర్రా గ్రీన్ హిల్స్ బాగోతాలు బయటకు వస్తున్నాయి.

### చోద్యం చూస్తున్న రేరా యంత్రాంగం...

రేరా అనుమతులు ఉన్నాయంటూ చెప్పకుంటున్న ఈ సంస్థ పేర్కొన్న సర్వే నెంబర్లను తెలంగాణ రేరా ఆథారిటీ వెబ్ సైట్‌లో వెతికిన ప్రయోజనం లేదు. కనీసం ఆ సంస్థకు ఎలాంటి అనుమతులు ఉన్నాయనే విషయాన్ని కూడా తెలుసుకోలేని పరిస్థితి నెలకొంది. అయితే రేరా వర్గాలతో జరిపి సంప్రదింపుల తర్వాత దరఖాస్తు చేసుకున్న మాత్రాన లే అవుట్ కు రేరా ఆమోదం ఉన్నట్లుగా కాదనీ, నిర్ణీత గడువులోగా ఫీజులు చెల్లించి, డెవలప్ మెంట్ పనుల పురోగతితో అసెస్మెంట్ జరిగినప్పడే రేరా గుర్తింపు వస్తుందని అధికారులు తేల్చారు. కేవలం దరఖాస్తు చేసుకున్నంత మాత్రన ఆయా లే అవుట్లకు రేరా అనుమతులు ఉన్నట్లు కాదనీ వివరించారు. అయితే మీడియా ఈ రియల్ ఎస్టేట్ సంస్థ గురించి విస్తృతమైన ప్రచారం జరుగుతున్నా.. ఎంతో మంది అమాయకులు ప్లాట్లను కొనుగోలు చేసేందుకు భయపడుతున్నా... అసలు విషయాలపై రేరా ఎలాంటి ప్రకటన చేయకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిజంగానే ఆ సంస్థ ప్రతినిధులు చెబుతున్నట్లుగా డీటీసీపీ పర్మిషన్ నెంబర్లు, రేరా గుర్తింపు ఉంటే ఎందుకు బహిర్గతం చేయడం లేదనేది ఇప్పటి అంతు చిక్కడం లేదు.

# మీ కష్టం తెలుసు.. వాటిపై యుద్ధం చేస్తా



- టీచర్ల హక్కులపై బరాబర్ మండలిలో గొంతెత్తుతా
- నన్ను నమ్మి ఒక్క ఛాన్సివ్వండి
- మల్క కొమురన్న విజ్ఞప్తి

కరీంనగర్, విశాలభారతి:

సమాజాన్ని తీర్చిదిద్దే విలువైన వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యలన్నీ తనకు తెలుసునని, చాక్ పీస్ మొదలు బ్లాక్ బోర్డు దాకా.. మంచినీళ్ల నుంచి మరుగు దొడ్లదాకా ఎదుర్కొనే ప్రతి సమస్య మీద అవగాహన ఉందని కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య అన్నారు. టీచర్లకు హక్కుగా రావాల్సిన వసతులపై, ఏళ్ల తరబడి ఉన్న సమస్యలపై బరాబర్ శాసన మండలిలో గొంతెత్తుతానని ఘంటాపథంగా చెప్పారు. సమయాభావం వల్ల ప్రతి ఒక్కరి దగ్గరికి రాలేకపోతున్నానని, పెద్ద మనసుతో అర్థం చేసుకొని తనను ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశీర్వదించాలని సవినయంగా విన్నవించారు. ఈ సందర్భంగా గురువారం ఓ ప్రకటనలో తన విజ్ఞప్తిని తెలియజేశారు.

" ఒక ఉపాధ్యాయుడిగా మీ బోధన పద్ధతి, విద్యార్థులను మీరు తీర్చిదిద్దే తీరు అద్భుతం. కష్టపడి ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చిన మీరు.. పేద పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం మీ విద్యుక్తధర్మాన్ని చక్కగా నిర్వర్తిస్తున్నారు. మీ కృషి అనిర్వచనీయం. అభినందనీయం" అని టీచర్లను ఉద్దేశించి పేర్కొన్నారు. తానూ పెద్దపల్లి జిల్లా మారుమూల పల్లె బంధంపల్లిలోని వ్యవసాయ నిరుపేద కుటుంబంలో పుట్టినట్టు, నాన్నతోపాటు ఎవుసానికి ఆసరవుతూనే, అప్పన్నపేట సర్కారు బడి చెట్ల కింద సదువుకున్నట్టు తెలిపారు. ఇంటర్ కరీంనగర్ లో, ఉస్మానియా యూనివర్సిటీలో సివిల్ ఇంజనీరింగ్ చేసి తర్వాత పల్లవి విద్యాసంస్థలను స్థాపించినట్లు పేర్కొన్నారు. "30 ఏండ్ల నుంచి వేలాది మంది పిల్లలకు సదువు నేర్పుతున్న. చాక్ పీస్ కాన్నుంచి బ్లాక్బోర్డ్ దాకా.. మంచినీళ్ల కాన్నుంచి మరుగుదొడ్ల దాకా బడిలో ఉండే సౌలత్ లు, టీచర్ల కష్టం విలువ నాకు తెలుసు. ఒక ఉపాధ్యాయుడిగా సర్కారు నుంచి బరాబర్ హక్కుగా రావాల్సిన డీఏలు, పీఆర్సీ, ఇతర బకాయిలపై మండలిలో గొంతెత్తుతా" అని ప్రకటనలో పేర్కొన్నారు. సీపీఎస్ రద్దు, జీవో 317, స్పౌజ్ బాధిత టీచర్ల సమస్యల పరిష్కారం, కేజీబీవీ- యూఆర్ఎస్ టీచర్ల రెగ్యులరైజేషన్, పేస్కేల్ అమలు, మోడల్ స్కూలు టీచర్లకు 010 పద్దు కింద వేతనాలు, గురుకులాలకు సరైన టైమింగ్, పెండింగ్లోని మీ బకాయిల విడుదల సహా ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలపై సర్కారుతో కొట్లాడేందుకు ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల మద్దతుతో ఎమ్మెల్సీ అభ్యర్థిగా అందరి ముందుకు వస్తున్నానని తెలిపిన కొమురయ్య.. ఈ నెల 27న జరిగే పోలింగ్ లో ఉపాధ్యాయులు అందరూ పాల్గొని తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమయాభావం వల్ల కొందరి దగ్గరకు రాలేకపోతున్నానని, అన్యదా భావించకుండా టీచర్ల సంపూర్ణ మద్దతు తెలుపుతారని ఆశిస్తున్నానని తన ప్రకటనలో కోరారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
21.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


# ఉచితంగా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేస్తామని చెప్పిన మంత్రులు ఎక్కడ..?

- రాపోలు నవీన్ కుమార్



నేరేడుచర్ల, విశాలభారతి: హుజుర్నగర్ నియోజకవర్గ బి ఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ... నాడు ప్రతిపక్షంలో ఉండగా ఎల్ ఆర్ ఎస్ పై నేటి కాంగ్రెస్ మంత్రులు వాగినా వాగుడు అంతా, ఇంత కాదు అని, నో ఎల్ఆర్ఎస్, నో బీఆర్ఎస్,అని మా ప్రభుత్వం అధికారం లోకి రాగానే ఒక్క రూపాయి తీసుకోకుండా ఉచితంగా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేస్తాం అని ఆ నాటి ప్రతిపక్ష నాయకులు,నేడు అధికారం లో రాగానే వారి స్వరం మారిపోయింది. పేద ప్రజల రక్తాన్ని పీల్చాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ప్రజలు ఎవరు వీలైతే ఎల్ఆర్ఎస్ ఫీజు కట్టమాకండి,వారి మాటలనే వారికి గుర్తుకు తేవండి. అప్పుల భారాన్ని ఎల్ఆర్ఎస్ రూపంలో ప్రజల మీద వేస్తున్నారు. నాటి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉచితం అని గగ్గోలు పెట్టిన నాయకులే నేడు ఎల్ఆర్ఎస్ పేరుతో దోచుకోవడానికి, దాచుకోవడానికి ప్రజల దగ్గర చిల్లిగవ్వ లేకుండా చేయడానికి కొత్త నాటకానికి తెరలేపారు. అమలు కాని వాగ్దానాలు ఇచ్చి, ఇప్పుడు మాత్రం మాయమాటలు చెప్పి కాలం వెళ్ళబుచ్చుతున్న కాంగ్రెస్ నాయకుల మీద ప్రజలు తిరగబడే సమయం ఆసన్నమైంది అని బి ఆర్ ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ తెలిపారు.



# ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిని విమర్శిస్తే సహించేది లేదు

- మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్

కోదాడ, విశాలభారతి: తప్పుడు ఆరోపణలు చేసి రాజకీయ లబ్ధి పొందేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిలపైన అబద్ధపు ప్రచారాలు చేస్తే సహించేది లేదని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపమ్మ సుధీర్ హెచ్చరించారు. గురువారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గడిచిన 30 సంవత్సరాల నుండి కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం వారి జీవితాలను అంకితం చేసి ఎక్కడ అవినీతి లేకుండా నీతి నిజాయితీగా రెండు నియోజకవర్గాలను అభివృద్ధి చేసింది. ఇప్పుడు అభివృద్ధి చేస్తుంది మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిలని అన్నారు. గెలిచిన ఏడాది లోపే 1200 కోట్ల రూపాయలతో తాగు నీరు, సాగునీరు రోడ్లు, డ్రైనేజీ, కాలువలతో పాటు పలు అభివృద్ధి పనుల కోసం నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నది ఎమ్మెల్యే పద్మావతి అని అన్నారు. ఎమ్మెల్యే పైన నిరూపించలేని ఆరోపణలు చేసి వ్యక్తిగత సోషల్ మీడియా ద్వారా నోటికి వచ్చినట్లు మంత్రి, ఎమ్మెల్యేల పైన ఎవరైనా తప్పుగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోతూ ఎవరికి ఇబ్బంది కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలను, వ్యాపారాలను, ఉద్యోగాలు చేసుకునే విధానం గా సూపరి పరిపాలన అందిస్తున్న ఘనత మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి కే దక్కిందన్నారు. మంత్రి ఎమ్మెల్యేలకు కుల పిచ్చి మత పిచ్చి లేదని వారికి కేవలం అన్ని వర్గాలను అభివృద్ధి చేయటం ప్రజలకు మేలు చేయడం తప్ప మరేది తెలియదన్నారు. కులాల వైపు ప్రజలు నిలబడరని కేవలం అభివృద్ధి వైపే నిలబడతారని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి గెలుపుతో నిరూపితమైందన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ బషీర్, మల్లు వెంకట్ రెడ్డి, గునుగుంట్ల శ్రీనివాస రావు, పొలంపల్లి వెంకటేశ్వర్లు, రాపోలి శ్రీను, చింతకుంట్ల సూర్యం, తమ్మనబోయిన వీరబాబు, జొన్నలగడ్డ మణెమ్మ, దొంగల నాగ వేణు, పోతుగంటి అభిరామ్ పాల్గొన్నారు.




# శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

- నందివనపర్తి గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహం ఊరేగింపు
- పాల్గొన్న బీజేపీ శ్రేణులు

ఇబ్రహీంపట్నం,విశాలభారతి: ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మాజీ సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్ , బీజేపీ నాయకుడు ఒంగూరి సాయి యాదవ్ అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బుధవారం యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో బీజేపీ నేతలు, కార్యకర్తలు శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సాయంత్రం భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ నాటి సమాజంలో జరుగుతున్న ఆరాచకాలను అంతమొందించాలనే ఉద్దేశంతో ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్య సాహసాలతో ఎదురొడ్డి పోరాడిన యోధుడు అన్నారు. యువత శివాజీ మహారాజ్ ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ , శంకర్ ,పంబాల శివాజీ ,నాగరాజు , పవన్ తదితరులు పాల్గొన్నారు..



# శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ జయంతి వేడుకలు



జనగామ, విశాలభారతి: ప్రభుత్వ ఆదేశపకారం జనగామ ఆర్ డిఓ గోపి రామ్ సార్ సూచన మేరకు, జనగామ జిల్లా బంజారా ముద్దుబిడ్డ డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ అధ్యక్షన 21/02/2025 శుక్రవారం ఎన్ఎమ్ఆర్ గార్డెన్ జరగబోయే శ్రీశ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286 జయంతి వేడుకలు జరుగనున్నాయి.అలాగే ఉదయం 9:00 గంటలకు జనగామ నెహ్రూ పార్క్ నుండి ఎన్ఎమ్ఆర్ గార్డెన్ వరకు ర్యాలీగా బయలుదేరి10:00 గంటలకు శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ భోగ్ బండార కార్యక్రమం ముగించిన తర్వాత సభ కలదు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు జనగామ శాసనసభ్యులు డాక్టర్.పల్లా రాజేశ్వర్ రెడ్డి,జనగామ జిల్లా ముఖ్య నాయకులు పాల్గొంటారని, కావున ఈ సమావేశం తర్వాత సేవాలాల్ కమిటీ తరపున అన్నదాన కార్యక్రమం కలదని,కావున బంజారా ముద్దుబిడ్డలు, అన్నదమ్ములు,అక్క చెల్లెలు,అన్ని మండలాల ప్రజాప్రతితులు కదిలి రావాలని,జనగామ మున్సిపాలిటీ ఉన్న బంజారా ఉద్యోగస్తులు, బంజారా సంఘం నాయకులు సమావేశానికి పాల్గొని విజయవంతం చేయగలరని సేవాలాల్ జయంతి అధ్యక్షుడు డాక్టర్.లక్ష్మీ నారాయణ నాయక్ తెలిపారు.





# ఎల్ఐసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- ఉద్యోగాలు భర్తీ చేయాలి
- ఏఐఐఈఏ యూనియన్ ను గుర్తించాలి
- ఎల్ఐసి ఉద్యోగుల సమ్మె

పటాన్ చెరు,విశాలభారతి

ఎల్ఐసి ఉద్యోగుల సమస్యలు ఈ పరిష్కరించాలని భీమా చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఎల్ఐసి బిహెచ్ఈఎల్ శాఖ కార్యాలయం ఎదుట గురువారం ఏఐఐఈఏ అధ్వర్యంలో ఎల్ఐసి ఉద్యోగులు గంట సేపు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఐఈఏ అధ్యక్షురాలు తిరుమల దేవి, ప్రధాన కార్యదర్శి గీత స్వామినాథన్, ఉమెన్ సబ్ కమిటీ మెంబర్ ఉమా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఎల్ఐసి క్లాస్ త్రీ, క్లాస్ ఫోర్ ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అతిపెద్ద ఏఐఈఏ ఉద్యోగుల సంఘానికి గుర్తింపు ఇవ్వాలని, బీమా ప్రీమియంపై జిఎస్టి రద్దు చేయాలన్నారు. భీమా రంగంలో విదేశీ పెట్టుబడుల పరిమితి 74 శాతం నుండి 100కు పెంచిన దానిని, వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. బీమా కంపెనీలకు కంపోసిట్ లైసెన్స్ లో జారీ, నిధుల మళ్లింపు, కమిషన్ చెల్లింపులు లో అస్పష్టత ఉందన్నారు. పాలసీదారుల డేటాకు పూర్తి రక్షణ కల్పించాలని కోరారు. మూలధనంలో లోటు వంటి అనైతిక ప్రమాదాలను వ్యతిరేకిస్తూ సమ్మెను నిర్వహించారు. ప్రభుత్వ రంగ భీమా పరిశ్రమ రక్షణ కోసం జరిగే ఈ పోరాటంలో ప్రజలందరు భాగస్వాములై ఉద్యమానికి పూర్తి మద్దతు అందించాల్సిందిగా భీమా ఉద్యోగుల తరపున కోరుతున్నామన్నారు. 2024 బీమా చట్ట సవరణ బిల్లుకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు.



# కెసిఆర్ అమరవీరుల కుటుంబాలకు చేసింది ఏమీ లేదు

- మధుయాష్కీ గౌడ్
- తెలంగాణ పదాన్ని ఉపయోగించుకుని కేసీఆర్ కుటుంబం పదేళ్ల దోపిడీ
- అమరవీరుడు సిరిపురం యాదయ్య విగ్రహానికి నివాళి అర్పించిన మధుయాష్కీ గౌడ్.
- ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి సహకారం అందిస్తుందన్న యాష్కీ.

ఎల్బీనగర్ ,విశాలభారతి: ఎంతోమంది అమరుల త్యాగంతో తెలంగాణ ఏర్పడగా.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అమరవీరుల కుటుంబాలను అన్యాయం జరిగిందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానంతో అమరుడైన సిరిపురం యాదయ్య వర్ధంతిని పురస్కరించుకొని కొత్తపేట చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మధుయాష్కీ గౌడ్ హాజరై.. యాదయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ గారు మాట్లాడుతూ... తెలంగాణ పదాన్ని ఉపయోగించుకొని కెసిఆర్ కుటుంబం రాజకీయంగా ఎదిగిందే తప్పా, అమరవీరుల కుటుంబాలకు చేసింది ఏమీ లేదన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. తెలంగాణ కోసం ఉద్యమించిన గద్దర్, పాశం యాదగిరి, జయరాజ్ తదితర ఎంతోమంది ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వ స్థలం, ఆర్థిక సహాయం అందించిందన్నారు. మిగతా వారి కూడా దశల వారిగా సహకారం అందించేందుకు ముందుకు వెళ్తున్నామన్నారు. 2009లో తెలంగాణ ఏర్పాటు ప్రకటన వెలువడిన అనంతరం ఆంధ్ర ప్రాంత నాయకులు అడ్డు పడడంతో ఏర్పడిన గందరగోళం నేపథ్యంలో తెలంగాణ ఏర్పాటు ఆలస్యం అవుతుందన్న ఆవేదన విద్యార్థి, యువకుల్లో బలంగా ఏర్పడిందన్నారు. ఈ క్రమంలోనే సిరిపురం యాదయ్య లాంటి వారు ఆత్మబలి దానాలకు పాల్పడ్డారన్నారు. కానీ పార్లమెంట్ సభ్యుడిగా తాను, మిగతా ఎంపీలు కూడా సోనియా గాంధీ కి తెలంగాణ ఆవశ్యకతను, తెలంగాణలో జరుగుతున్న ఆత్మబలి దానాలను వివరించి, తెలంగాణ ఏర్పాటు చేయాలని బలంగా వాదన వినిపించామన్నారు. ఈ క్రమంలో తల్లిగా తన బిడ్డలను కాపాడుకోవాలన్న సదుద్దేశంతో, ప్రజల ఆకాంక్షలను గుర్తించి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని మధుయాష్కీ వివరించారు. ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా తమ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ఈ విషయంలో తాను చొరవ తీసుకుంటానని పేర్కొన్నారు. వచ్చింది కేవలం తెలంగాణ మాత్రమేనని సంపూర్ణ సామాజిక తెలంగాణ కోసం ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్ , కాంగ్రెస్ నేత బేర బాలకిషన్, కార్యక్రమ నిర్వాహకులు సిలివేరు వెంకటేష్ గౌడ్, శ్రీపాల్ రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, బుడ్డా సత్యనారాయణ, నాయకులు దేరంగుల కృష్ణ, దాము మహేందర్ యాదవ్, సామ మహేశ్వర్ రెడ్డి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, దుర్గా రెడ్డి, అంతటి శ్రీనివాస్ గౌడ్, పట్టపర్ల సాయికుమార్ గౌడ్, తోకటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# నల్ల శ్రీరాంని పరామర్శించిన ఝాన్సీ రెడ్డి

దేవరప్పుల, విశాలభారతి: పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి, దేవరుప్పల మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్ నిమ్స్ హాస్పటల్లో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతుండగా ఈరోజు హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా, శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సంబంధిత వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.. ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే మెడికల్ సలహాలు తీసుకోవాలని సూచించారు. అనారోగ్య సమయంలో మనోధైర్యం ఎంతో ముఖ్యం అని, కుటుంబ సభ్యులు, స్నేహితులు, పార్టీ సహచరులు మద్దతుగా ఉండాలని వారు పేర్కొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నిమ్మనగోటి జోజి

అడ్డగూడూరు, విశాలభారతి: కాంగ్రెస్ పార్టీ నూతనమండల అధ్యక్షుడిగా అడ్డగూడూరు మండలం చౌళ్ల రామారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నిమ్మన గోటి జోజిని నియమిస్తున్నట్లు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు తన నివాసమైన ధర్మారం గ్రామంలో తన ఇంటి వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డికి ఫోన్ చేసి నిమ్మన గోటి జోజిని అడ్డగూడూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ..అడ్డగూడూరు మండల ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా పోలే బోయిన లింగ యాదవ్ కు ఒక హత్య కేసులో జైలు శిక్ష పడడంతో నూతనంగా అడ్డగూడర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షునిగా నిమ్మన గోటి జోజిని నియమిస్తున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో జరగబోయే స్థానిక ఎన్నికల్లో ఏ ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ గెలవాలని నాయకులకు కార్యకరలకు సూచించారు. కార్యక్రమంలో అడ్డగూడూరు మండల మహిళా విభాగం అధ్యక్షురాలు బొమ్మగాని అంజమ్మ లక్ష్మయ్య, అడ్డ గూడూరు సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు


vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం,
21.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com

5

GENERAL NEWS



## నూతన వధూవరులకు ఆశీర్వదించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్

**దేవరుప్పుల, విశాలభారతి:** మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పుల అంజయ్యయాకమ్మ దంపతుల కుమారుడు ఉప్పుల విజయ్‌గీత వివాహం మండలకేంద్రంలోని అక్షర గార్డెన్ లో జరుగగా ఆ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. వారి వెంట నియోజక వర్గ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల సాయి ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి రమేష్,గొడిశాల శ్రీను,రెడ్డి రాజుల కిష్టయ్య, కారుపోతుల నరేష్,బోనగిరి శ్రీను, కారుపోతుల సతీష్,చింత ఉపేందర్, పత్తేపురపు శేఖర్, శ్రీకాంత్, కారుపోతుల సురేష్, చరణ్,తదితరులున్నారు.

## గీతం అధ్యాపకుడు రవి హనుమంతుకు డాక్టరేట్

**పటాన్ చెరు,విశాలభారతి:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని టెక్నాలజీ విభాగం పరిశోధక విద్యార్థి, మెకానికల్ ఇంజనీరింగ్ అధ్యాపకుడు రవి హనుమంతు డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'వివిధ ఆపరేటింగ్ పారామితులలో టెర్నరీ ఇంధనంతో ఇంధనంగా ఉన్న ఆర్ సీసీఐ ఇంజిన్ ప్రవర్తన, వ్యాయామ విశ్లేషణ మెరుగుదల' అనే అంశంపై సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. రవి హనుమంతు పరిశోధన అధ్యయనం ప్రకారం, అధునాతన దహన చాంబర్ డిజైన్ తో పాటు, టెర్నరీ ఇంధన మిశ్రమాలు, మెరుగుదల చేసిన ఇంజెక్షన్ పారామితులను ఉపయోగించి, ఆర్ సీసీఐ ఇంజిన్లు ఇంజిన్ సామర్థ్యాన్ని పెంచడానికి, ఉద్గారాలను తగ్గించడానికి స్థిరమైన విధానాన్ని అందిస్తా



యి. ఇది వాటిని సాంప్రదాయ డీజిల్ ఇంజిన్లకు ఆచరణీయమైన, ఆశాజకమైన ప్రత్యామ్నాయంగా చేస్తుంది. రవి హనుమంతు సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.శ్రీనివాస్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



నియామక పత్రం అందుకుంటున్న జాకీర్.

## విజయవంతంగా ముగిసిన కాంగ్రెస్ శిక్షణ శిబిరం

**శేరిలింగంపల్లి,విశాలభారతి;** యువ క్రాంతి బునియాద్ కాంగ్రెస్ శిక్షణ శిబిరం గురువారంతో ముగిసింది. ఇటీవల రాష్ట్ర, జిల్లా స్థాయి యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమితులైన వారితో కలిసి రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాకీర్ పాల్గొని మాట్లాడారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేసి అత్యధిక స్థానాలు గెలుపొంది మేయర్ స్థానాన్ని కైవసం చేసుకునేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా స్థాయి,నాయకులకు నియామక పత్రాలు అందజేశారు.




## ప్రతి హరిత దళం ఒక్కోగ్రామాన్ని చైతన్య పరచాలి

- విజయవంతంగా ముగిసిన నేచర్ క్యాంప్

**మణుగూరు,.విశాలభారతి:** ప్రతి హరిత దళం తమ పాఠశాల విద్యార్థులనే కాకుండా తమ గ్రామాల్లోని ప్రజలను పర్యావరణంపై అవగాహన కల్పించాలని జిల్లా సైన్స్ ఆఫీసర్ ఎస్. చలపతిరావు ఏం .జి .సీ రాష్ట్ర రీసెర్చ్ పర్సన్ రాజశేఖర్ కోరారు. గురువారం మణుగూరు పరిధిలోని సాంబాయిగూడెం ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహించిన నేచర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి కోపాన్ని ఈ ప్రపంచంలో ఎవరు తట్టుకోలేరని ఇటీవల జరిగిన అమెరికా ఫ్రాన్స్ దేశాల ప్రమాదాలే నిదర్శనం అన్నారు. ప్రకృతి పట్ల ప్రేమ, అభిమానం ఉంటే ఆ ప్రకృతి కూడా మానవులకు సంక్షేమాన్ని ప్రసాదిస్తుందన్నారు. ఈ నేచర్ క్యాంప్ విద్యార్థులు భద్రాద్రి ప్లాంట్, బుగ్గ అటవీ ప్రాంతం, రామానుజవరంలోని గోదావరి పరివాహక ప్రాంతం, పేరంటాల చెరువు తదితర ప్రాంతాలను సందర్శించామన్నారు. విద్యార్థులు నేరుగా ప్రకృతితో మమేకమై పరిశీలన ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకున్నారు అన్నారు. అనంతరం విద్యార్థుల అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ .ఎం శ్రీలత, గైడ్ టీచర్ కోటేశ్వరరావు, రామిరెడ్డి రాము, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బార్ కౌన్సిల్ హాల్ లో అంబేద్కర్ చిత్రపటం కోసం వినతి

**ఎల్బీనగర్ ,విశాలభారతి:** తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ నర్సింహారెడ్డి ని కలిసి బార్ కౌన్సిల్ హాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం పెట్టాలని మాదిగ అడ్వకేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేయడం జరిగినది. దీనికి సానుకూలంగా స్పందించిన చైర్మన్ తక్షణమే చిత్రపటాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కొమ్ము ప్రవీణ్ కుమార్,స్టేట్ కోఆర్డినేటర్ మంచర్ల విష్ణు మాదిగ,చాట్ల మధు, రాపోలు నవీన్,ఏసుదాసు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు

# మహా ధర్నాకు తరలిన న్యూడెమోక్రసీ నాయకులు

- దరవత్ రవి, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కొక్కిరేణి గ్రామ శాఖ కార్యదర్శి

**కోదాడ, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను, 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగే మహా ధర్నా కార్యక్రమానికి మునగాల మండలం కొక్కిరేణి గ్రామం నుండి సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు తరలివెళ్లారు.



ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ కొక్కిరేణి గ్రామ శాఖ కార్యదర్శి ధరవత్ రవి మాట్లాడుతూ రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, మిర్చి పంటకు క్వింటాకు ఇరవై ఐదు వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులతో సహా రైతులందరికి రైతుభరోసా, రైతు రుణమాఫీ పథకాలను రైతాంగానికి సకాలంలో అందించాలన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు పెన్షన్లు ఇచ్చిన హామీ ప్రకారం పెంచి ఇవ్వాలన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ప్రతి నెల ఇరవై ఐదు వందలు ఎంఎస్ ఇవ్వాలన్నారు. ఆటో కార్మికులకు సంవత్సరానికి పదిహేను వేలు ఆర్థిక సహాయం వెంటనే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ శాఖ నాయకులు వీరబోయిన బాలయ్య, పొన్నం బ్రహ్మం, యల్లావుల సైదయ్య, బూరగొమ్ముల కోటయ్య, వీరయ్య, కిట్టయ్య, కోటయ్య, యల్లావుల శివ, గడ్డం రామానుజం, దరావత్ పాండు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు

**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పసుమాముల గ్రామం గుట్టపై కొలువై ఉన్న శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుకలు పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ జెడ్పిటిసి కౌన్సిలర్లను పెద్దలను కొత్తపల్లి జైపాల్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కొత్తపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని స్వామివారి కరుణ కటాక్షాలు భక్తులందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, మాజీ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు,మాజీ కౌన్సిలర్లు విద్యా విజయేందర్,పసుల రాజేందర్ ముదిరాజ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ శంకరయ్య గౌడ్, గంట లక్ష్మ రెడ్డి,జక్కి యాదయ్య గౌడ్, డైరెక్టర్లు పర్వత్ శ్రీనివాస్ రెడ్డి, బండ్ల గూడెం వెంకటేష్ గౌడ్, తులసి గారి బాలయ్య, సంఘీ బిక్షపతి, మాజీ కోఆప్షన్ సభ్యులు ,ఇటుకల వెంకట్ రెడ్డి, కేసీ నరేందర్, ఎరుకల రాజేశ్వర్గౌడ్, బత్తుల యాదయ్య గౌడ్, పాడే జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.






## మహాధర్నాకు తరలిన మండల నాయకులు

**నూతనకల్, విశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని హైదరాబాద్ లో సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నూతనకల్ మండలం నుండి న్యూడెమోక్రసీ కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి, సహాయ కార్యదర్శి గంట నాగయ్య, దేశోజు మధులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు దాటిన పూర్తిస్థాయిలో 6 గ్యారెంటీలను అమలు చేయడం లేదని, 420 ఎన్నికల హామీలను కూడా అమలు చేయాలని, విద్య వైద్య సౌకర్యాలను పేద ప్రజలకు ఇవ్వాలని , ప్రభుత్వ జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఇంద్ర పార్క్ వద్ద మహా ధర్నా న్యూడెమోక్రసీ కార్యకర్తలతో నిర్వహించటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు ముప్పని సుదర్శన్ రెడ్డి, దగ్గుల మల్లయ్య, మున్న అశోక్, ముండ్ల మల్లయ్య, బాణాల వెంకటరెడ్డి కుసు లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కుటుంబం సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలి

- సీబీఎన్ కుటుంబ సభ్యుల ఫ్లెక్సీతో త్రివేణి సంగమంలో స్నానం
- పీహెచ్డీ విద్యార్థి తలారి శ్రీనివాసరావు

**విశాలభారతి,ఓయూ:** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రయోగ రాజ్ లో కొనసాగుతున్న మహాకుంభ మేళాలో త్రివేణి సంగమం ఘాట్ లో అఖిల భారత చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఓయూ పీహెచ్డీ విద్యార్థి తలారి శ్రీనివాసరావు చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులన్న ఫ్లెక్సీతో స్నానం చేయించి తన అభిమానంను చాటుకున్నారు. చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులకు ఆ శివుడు, త్రివేణి సంగమ జలాలు మంచి ఆరోగ్యన్ని ప్ర



సాదించాలని రానున్న రోజుల్లో నారా లోకేష్ తండ్రికి మించిన తనయుడు కావాలని కోరుకున్నట్లు తెలిపారు.ఇక చంద్రబాబు నాయుడు ఏదో ఒక రోజు ఈ దేశ ప్రధాని కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



## పాపయ్య జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, విశాలభారతి:** భద్రాద్రి జిల్లాలోని గుండాల మండలం శంభునిగూడెం గ్రామంలో కుంజ వారి ఇలవేల్పు కుంజ వంశస్థులు నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ సూరా పాపయ్య జాతర మహోత్సవానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా విచ్చేసి సూరా పాపయ్య దేవుడుని దర్శించుకున్నారు. అనంతరం సూరా పాపయ్య దేవుడి గద్దెలకు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గుండాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు,శ్రీ శ్రీ శ్రీ సూరా పాపయ్య ఆలయ కమిటీ సభ్యులు, ఆదివాసి పెద్దలు, పాల్గొన్నారు.

## జువాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా లైఫ్ మెంబర్‌గా డాక్టర్ మోదాల మల్లేష్

**నకిరేకల్, విశాలభారతి:** నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం పాలెం గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, పరిశోధకుడు డాక్టర్ మోదాల మల్లేష్ జువాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా లైఫ్ మెంబర్‌గా ఎంపికయ్యారు. జంతుశాస్త్ర పరిశోధనలలో ఆయన చేసిన గణనీయమైన కృషికి గుర్తింపుగా ఈ గౌరవం లభించింది. డా. మల్లేష్ పత్తి పంటలపై కీటకాల వైవిధ్యం పై పరిశోధన చేసినందుకు గాను కాకతీయ విశ్వవిద్యాలయం నుండి పీహెచ్‌డీ పట్టా పొందారు. అంతేకాక, మొక్కజొన్న, మినప పంటలలోని కీటకాలపై కూడా విస్తృతంగా పరిశోధనలు చేశారు. ఆయన పరిశోధన ఫలితాలు అనేక



జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతి గల జర్నల్‌లలో ప్రచురించబడి, శాస్త్రీయ వర్గాల్లో విశేష గుర్తింపు పొందాయి. ప్రస్తుతం ఆయన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (ఆటానమస్), నల్లగొండలో జంతుశాస్త్రం అధ్యాపకుడిగా సేవలు అందిస్తున్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
21.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




# బాలికకు ఆర్థికసాయం

డోర్నకల్, విశాలభారతి:

మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో గత కొద్ది రోజుల క్రితం మేడిద పల్లి నుండి మరిపెడకు ఆటోలో వస్తున్న సమయంలో లారీ ఎదురుగా వచ్చి ఆటోని ఢీకొనడంతో మరిపెడ బంగ్లా సెయింట్ అగస్టీన్ స్కూల్ ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని వలక సమంత యాదవ్ కు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు.ఆర్థికంగా వెనుకబడి ఉన్న కుటుంబానికి హాస్పిటల్ ఖర్చులతో మరింత భారం ఎక్కువైంది. ఈ సంఘటన తెలుసుకున్న మరిపెడ మండల యాదవులు మరిపెడ మండల యాదవ సంఘం నుండి స్పందించి యాదవ సంఘం తరఫున చిన్నారి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం గురువారం 12500 రూపాయలను ఆర్థిక సహాయం అందించడం జరిగింది.. ఇంకా మనసున్న దాతలు ఎవరైనా ముందుకొచ్చి తమకు తోచిన సహాయం చేయగలరని ఆ చిన్నారి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు రేఖ అశోక్ యాదవ్, రేఖ రమేష్ యాదవ్, కలంచెర్ల వెంకన్న యాదవ్, ఉడుగుల రాజు యాదవ్, మారబోయిన రమేష్ కాట్రాజ్ యాదవ్, సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# 300 కిలోల గంజాయి పట్టివేత

- వైజాగ్ నుంచి హైదరాబాద్ కు తరలిస్తున్నా గంజాయి ముఠా
- కంటైనర్ ను పట్టుకొని తనిఖీలు చేసిన పోలీసులు

పెద్ద అంబర్పేట్, విశాలభారతి:

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ రామోజీ ఫిలిం సిటీ వద్ద గురువారం తెల్లవారుజామున భారీ ఎత్తున గంజాయి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వైజాగ్ నుంచి హైదరాబాద్ గంజాయి తరలిస్తున్న సమాచారంతో అబ్దుల్లాపూర్మెట్ పోలీసులు మరియు మహేశ్వరం ఎస్ఓటి పోలీసులు ఉమ్మడిగా తనిఖీలు నిర్వహించారు. ఇతనికెల్లో వైజాగ్ నుంచి హైదరాబాద్కు గంజాయి తరలించే కంటైనర్ ఎంహెచ్ 16 సిడి 2017 నెంబర్ గల కంటైనర్ను పట్టుకొని తనిఖీలు చేయగా 300 కిలోల గంజాయి లభ్యమయింది. గంజాయి తరలిస్తున్న కంటైనర్ అదుపులోకి తీసుకున్నారు.కోటి రూపాయలు ఉంటుందని దీనికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో తెలియజేస్తామని పోలీసు అధికారులు తెలియజేశారు.



# ఆరెకుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సంతాజీకి ఘన సన్మానం

- టీఆర్ఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగె భాస్కర్

విశాలభారతి,ఎల్కతుర్తి;

ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన నాయకుడు సుకినె సంతాజీని తెలంగాణ రైతు రక్షణ సమితి(టీఆర్ఆర్ఎస్) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగె భాస్కర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. గత ప్రభుత్వంలో ఆరె కులస్తుల కోసం హైదరాబాద్ లో కేటాయించిన భూమి రక్షణకు సంతాజీ శక్తి వచన లేకుండా కృషి చేశారని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వద్దకు సమస్యను తీసుకెళ్లి రూ.కోట్ల విలువైన భూమిని కాపాడిన కార్యదక్షుడు సంతాజి అని కొనియాడారు. సంతాజి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆరే సంక్షేమ సంఘం నాయకులు ఆకాంక్షించారు. సన్మాన కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం నాయకులు సుకినె సుధాకర్ రావు, అంబిరు శ్రీనివాస్, రవీందర్ హింగే, ఎనకమూరి బిక్షపతి, రామారావు, కరట్ల పల్లి నగేష్, కదం రాజు, బిజెపి ఎల్కతుర్తి మండలాధక్షుడు మంతుర్తీ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఉమ్మడి నిజామాబాద్ కరీంనగర్ అదిలాబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ ఎన్నికల సందర్బంగా బాల్కొండా మండల్ లో ఎలక్షన్ ఇంచార్జ్ అంబటి నవీన్ తో కలసి ఓటర్ జాబితా మరియు ప్రచార కార్యాచరణ పై సమీక్షా సమావేశం నిర్వహించిన హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మరియు బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ , రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోచ ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ , నాయకులు జాంజా నాయక్ తదితరులు.



## దాతలు ఆదుకోండి

ఆర్మూర్,విశాలభారతి:నందిపేట్ మండల కేంద్రంలో ప్రైమరీ పాఠశాలలో చదువుతున్న అవంతిక అనే విద్యార్థినికి నెఫ్రో టిక్ సింర్డోం వ్యాధితో బాధపడుతున్నట్లు ఉపాధ్యాయురాలు వరలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన అవంతికకు రెండు కిడ్నీలు దెబ్బతిన్నాయని అన్నారు. అవంతిక తల్లి కూలి పని చేసుకుంటూ వైద్యం చేయించారు. కిడ్నీ మార్పిడి చేయాలని వైద్యులు తెలపడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు దాతలు ఆదుకోవాలని కోరారు.

# పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ సమీక్ష సమావేశం

బాల్కొండ,విశాలభారతి:



ఉమ్మడి నిజామాబాద్,మెదక్, ఆదిలాబాద్,కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా గురువారం భీమ్‌గల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కష్టపడి ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు 50వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసిందని తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం సాగుతుందన్నారు.ఈ ఎన్నికల గెలుపు ద్వారా యువత కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉందనే విషయాన్ని మరోసారి తెలియజేయాలని అన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఓటు కాగలిగిన పట్టభద్రుల ఇంటికి వెళ్లి కలిసి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై వివరించాలని అన్నారు.దానికి తగిన కార్యాచరణలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు.అభ్యర్థి లేని బీఆర్ఎస్ పార్టీ మాయ మాటలు నమ్మొద్దు అని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మెదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొదిరే స్వామి,పట్టణ అధ్యక్షుడు జె.జె నర్సయ్య, నాయకులు కొరాడి రాజు,రమేష్, అనంతరావు,గోపాల్ నాయక్, నాగేంద్రబాబు,చరణ్,అవినాష్,దేవేందర్,బొజగౌడ్,కల్పనా,రాజేష్, వాక మహేష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బేటీ బచావో బేటీ పఢావోపై అవగాహన సదస్సు...

బాల్కొండ,విశాలభారతి

భీమ్‌గల్ మండలం గోన్ గొప్పుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి, విద్యార్థినిలకుమహిళ,శిశు,దివ్యాంగుల,వయోవృద్ధుల శాఖ,జిల్లా మహిళా,జిల్లా బాలల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా భీమ్‌గల్ సీడీపీఓ స్వర్ణలత మాట్లాడుతూ ఆడపిల్లల ప్రాముఖ్యత గురించి వివరించారు.ఆడపిల్లలు,మగ పిల్లలు సమాజంలో సమానమని, ఇద్దరికి కూడా సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు.ఫిల్మ్ షో ద్వారా బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి,వాటిని అధిగమించిన వాళ్ళు సాధించిన విజయాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శారదా,సౌమ్య,స్వప్న,ప్రధానోపాధ్యాయు శ్రీనివాస్,పోషణ అభియాన్ ప్రశాంత్,అంగన్వాడీ టీచర్స్ ప్రమీల,పుష్ప, రాంకబాయ్,తదితరులు పాల్గొన్నారు.

# మేము సైతం

- డాక్టర్ విజయ్ ని కలిసిన ట్రస్మా బృందం
- యాదగిరి శేఖర్ రావు గెలుపే లక్ష్యంగా ట్రస్మా భీమదేవరపల్లి

విశాలభారతి,భీమదేవరపల్లి :



తెలంగాణ రికగ్నైస్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఇండిపెండెన్స్ అభ్యర్థిగా పోటీలో ఉండడంతో, మండలంలోని కొత్తకొండ, ముస్తఫాపూర్, వీరభద్రనగర్, గొల్లపల్లి గ్రామాలలో భీమదేవరపల్లి ట్రస్మా ఆధ్వర్యంలో పట్టభద్రులను కలుస్తూ, కలవని వారికి ఫోను ద్వారా మాట్లాడి, వాట్సప్ లో యాదగిరి శేఖర్ రావు ఫోటోను పంపి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్మా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశిరెడ్డి ఆదిరెడ్డి, హనుమకొండ డివిజన్ కన్వీనర్స్ చెప్యాల గోపాల్ రెడ్డి, పెగడపల్లి రమేష్, భీమదేవరపల్లి మండల ఎమ్మెల్సీ ఇన్చార్జికో కన్వీనర్ అచ్చ అశోక్ పాల్గొని ఓటర్లను కోరుతూ శేఖర్ రావు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగారు.

# న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలి

- బార్ కౌన్సిల్ వెంటనే ఎన్నికలు నిర్వహించాలి

తుర్కయంజాల్,విశాలభారతి:



కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని రంగారెడ్డి జిల్లా సీనియర్ న్యాయవాది రమణారావు డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో లాయర్లకు ఇచ్చే ఇన్సూరెన్స్, పెన్షన్, స్టైఫంట్ సౌకర్యాలను తెలంగాణలోనూ చేయాలని సూచించారు. తెలంగాణ బార్ కౌన్సిల్ ఇప్పటికైనా మొద్దునిద్రను వదలాలని హెచ్చరించారు. న్యాయవాదుల సమస్యలను వెంటనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని రమణారావు సూచించారు. అలాగే కొన్నాళ్లుగా బార్ కౌన్సిల్ ఎన్నికలు జరపక పోవడంతో, ఎక్కడి సమస్యలు అక్కడ పేరుకుపోయాయని అన్నారు. బార్ కౌన్సిల్‌ను హైకోర్టు మందలించినా, వెంటనే ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించాలని హెచ్చరించినా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నాని మండిపడ్డారు. బార్ కౌన్సిల్ వెంటనే ఎన్నికల నిర్వహణకు చొరవ తీసుకోవాలని రమణారావు సూచించారు



# నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వినియోగదారుల మన్నలను పొందాలి

సూర్యాపేట,విశాలభారతి;

నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వినియోగదారుల మనలను పొందాలని కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ శర్వానన్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో నీ 60 ఫీట్ రోడ్డులో సాన కలెక్షన్ వస్త్ర దుకాణాన్ని ప్రారంభించి మాట్లాడారు. నేటి యువత ఉద్యోగాల కోసమే కాకుండా స్వశక్తితో తాము అనుకున్న రంగంలో రాణించేలా ముందడుగు వేయడం అభినందనీయం అన్నారు. వ్యాపార రంగంలో రాణించేలా యువత కు కెనరా బ్యాంక్ సైతం అండగా ఉంటుందని కెనరా బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యాపార రంగాన్ని మరింత విస్తరించేందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రియాజ్ మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా వస్త్ర వ్యాపార రంగంలో ఉన్నామని వినియోగదారులకు నాణ్యత కూడా కూడిన వస్త్రాలను అందిస్తున్నామన్నారు. అతి తక్కువ ధరలో వస్త్రాలను వినియోగదారులకు అందుబాటులో ఉంచామని ముఖ్యంగా మహిళల టాప్స్ లెగ్గిన్స్ హోల్సేల్ రేట్లకే అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కదారి సతీష్ యాదవ్, ఏష బోయిన మల్లేష్ యాదవ్, గౌస్, వెంకన్న పాల్గొన్నారు.

# లింగన్నను దర్శించుకున్న 101 సంవత్సరముల ఉత్సాహవంతురాలు

సూర్యాపేట,విశాలభారతి;




ఆమె వయసు 101 అయినా కంటి చూపు తగ్గలే,పంటిబలం తరగలే,కాళ్ళలో చురుకుదనం చెదరలే. వడి వడిగా, తడబడకుండా, ఉత్సాహంతో అడుగులేస్తూ, ఓ లింగా నామాన్ని జపిస్తూ,తన ఇంటి ఇలవేల్పు అయిన లింగమంతుల స్వామిని దర్శించుకునెందుకు , గుట్టను ఎక్కుతూ వెలుతున్న తీరును చూసి యువతీ యువకులు సైతం విస్మయంచేంది, తమ మొబైల్ ఫోన్ లతో సెల్ఫీలు దిగారు. ఆమే జిల్లా కేంద్రానికి అతిచేరువలో ఉన్న "కేసారం " గ్రామానికి చెందిన "శేషగాని ఆదెమ్మ " తన ఆరాధ్య దైవంను దర్శించుకునేందుకు సూర్యోదయానికి ముందే తన మనుమడు, ప్రముఖ కవి గాయకుడు, విద్యా వేత్త కొంపెల్లి దశరథ తోడురాగ, గుట్ట మెట్లు ఎక్కుతూ అనేక భక్తులను ఆచర్యపరచింది. ఆమె మాట్లాడుతూ "పుట్టి నప్పటి నుంచి క్రమం తప్పకుండా జాతరకు వస్తానని,మా కేసారం గ్రామానికి చెందిన దేవుడు కావడం మా అదృష్టమని,ఈ వయసులో ఇంత ఆరోగ్యంగా ఉండడానికి ఈ దేవుని ఆశిస్సు లే "అని తన విశ్వాసాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా దశరథ మాట్లాడుతూ "తన అమ్మమ్మ ఆరోగ్యానికి కారణం క్రమశిక్షణ తో కూడిన జీవన విధానం మరియు ఎల్లవేళలా ఇతరులకు సహాయం చెయ్యాలన్న సహృదయత అని నమ్ముతున్న అన్నారు.తనకు ముగ్గురు ఆడపిల్లలు ఒక కుమారుడున్నప్పటికి , ఒక అనాదను చేరదీసి వివాహం చేసిన సహృదయురాలని , సంఘ సేవలో నాకు స్ఫూర్తి తానేనని అన్నారు. నన్ను కూడా తానే పెంచి పెద్ద చేసింది" అని అన్నారు. గుట్ట పై అనేక మంది భక్తులు ఆమెను పలకరించి,పరశించి పోయారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం,
21.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
27 ఏళ్ల తర్వాత తిరిగి ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. గురువారం ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. ఆమె ఢిల్లీకి తొమ్మిదో ముఖ్యమంత్రి. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. కేంద్రమంత్రులు జేపీ నడ్డా, అమిత్ షా సహా ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, బీజేపీ కీలక నేతలు హాజరయ్యారు. ఇక రేఖా గుప్తా సీఎంగా.. మరో ఆరుగురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేశారు. పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ, కపిల్ మిశ్రా, ఆశిష్ సూద్, మంజీందర్ సింగ్ సిర్సా, పంకజ్ కుమార్ సింగ్, రవీందర్ ఇంద్రజ్‌లకు శాఖలు కేటాయించారు.




## పరీక్ష ప్యాడ్లు పెన్నులు వితరణ

ఆర్మూర్,విశాలభారతి:
ఆలూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10 తరగతి 72 మంది విద్యార్థి , విద్యార్థినులకు ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ,ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ పరీక్ష ప్యాడ్ లు,పెన్నులు ,అందించారు ,ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ నుహై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు ,అలాగే ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు అశ్వక్ , సి రెడ్డి,సైఫ్ లను ఫౌండేషన్ చైర్మన్ మరియు సభ్యులు సన్మానించారు ,ఈ కార్యక్రమంలో , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంఈఓ మేస నరేందర్ ,అశ్వక్ , మరియు ,ఫౌండేషన్ సభ్యులు ఆర్గుల్ సురేష్ ,రాంప్రసాద్ , రామచందర్ ,గోపి కృష్ణ ,సైఫ్ , మూజాహిద్ ,విక్రాంత్ సుబ్బు ,ఆలూరు కింగ్స్ యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు అండగా కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా

- కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు

కోదాడ, విశాలభారతి:
జర్నలిస్టుల సంక్ష మమే లక్ష్యంగా వారి సమస్యల పరిష్కారం దిశగా ముందుకు కొనసాగుతామని కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు. మునగాల మండలం నరసింహులగూడెం గ్రామానికి చెందిన స్నేహ టీవీ రిపోర్టర్ సోమపంగు వెంకటేశ్వర్లు గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై ప్రస్తుతం ఇంటి వద్ద చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ తరపున గురువారం వెంకటేశ్వర్లను పరామర్శించారు. అనంతరం ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం రూ. 5000 రూ చెక్కును వెంకటేశ్వర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంధం వెంకటనారాయణ, చెరుకుపల్లి శ్రీకాంత్, తోటపల్లి నాగరాజు, కలకొండ బుచ్చి రాములు, కుర్ర రామారావు, గడ్డం లక్ష్మీనారాయణ, మొగిలిచర్ల నాగరాజు, సోమపంగు సూర్య తేజ తదితరులు పాల్గొన్నారు.




## వ్యవసాయ బావిలో క్రేన్ కూలి "కూలి" మృతి

విశాలభారతి,భీమదేవరపల్లి :
మండలంలోని గట్ల నరసింగాపూర్ గ్రామంలో వ్యవసాయ బావిలో పూడిక తీస్తున్న క్రమంలో క్రేన్ కూలి వ్యక్తి మృతి చెందారు. ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం గురువారం గ్రామానికి చెందిన మేకల సంపత్ వ్యవసాయ బావిలో పూడిక తీస్తూండగా, ప్రమాదవశాత్తు క్రేన్ బావిలో కూలిపోవడంతో గండికోట ఎల్లయ్య (70) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన వేల్పుల వెంకటయ్య పరిస్థితి విషమంగా ఉంది. సంఘటన స్థలానికి ములకనూరు ఎస్సై నంద్రు సాయిబాబు చేరుకొని స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## 'ఇంజాపూర్‌లో బంజారా మహా భోగ్ భండార్'

తుర్కయంజాల్, విశాలభారతి:
గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్‌లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈనెల 23న జరిగే మహా బోగ్‌బండార్ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి భక్తులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## ముగిసిన పెద్దగట్టు జాతర

- చివరి రోజు వైభవంగా మకర తోరణం తరలింపు
- జాతరను విజయవంతంగా నిర్వహించినందుకు అభినందనలు.
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్.

సూర్యాపేట,విశాలభారతి:
ఐదు రోజుల పాటు ఓ లిం గా.. ఓ లింగా.. నామస్మరణతో మార్మోగిన పెద్దగట్టుజాతర గురువారంతో విజయవంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ప్రకటించారు ముగిసింది. చివ్వెంల మండలం దురాజ్ పల్లిలో కొలువైన శ్రీలింగమంతుల స్వామి(పెద్దగట్టు) జాతరకు లక్షలాది మంది భక్తులు హాజరై స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నాట్లు తెలిపారు. తెలంగాణలోనే రెండో అతిపెద్దదైన ఈ జాతర ఈ నెల 16వ తేదీన సూర్యాపేట మండలం కేసారం గ్రామం నుంచి దేవరపెట్టె, సూర్యాపేట జిల్లా కేంద్రం నుంచి మకర తోరణాన్ని పెద్దగట్టుకు తీసుకురావడంతో ప్రారంభమైన విషయం విదితమే. జాతరలో అత్యంత ముఖ్య ఘట్టమైన సౌడమ్మ తల్లికి బోనాల చెల్లింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. మంగళవారం చంద్రపట్నం, బుధవారం నెలవారం కార్యక్రమా లను చేపట్టారు. గురువారం మకర తోరణాన్ని సూర్యాపేటకు తరలించడంతో జాతర ముగిసింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా జిల్లా అధికారులు, ఆలయ పాలకవర్గం సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేశారని తెలిపారు. జాతర విజయవంతం కావడంలో అన్ని శాఖలు సమ న్వయంగా పని చేశాయన్నారు. పోలీసు శాఖ అత్యాధునిక సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడంతో పాటు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణను విజయవంతంగా నిర్వహించిందని ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి ప్రజా రవాణాకు సమహకరించిందని తెలిపారు. పౌరసంబంధాల శాఖ



ఆధ్వర్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సమన్వయంతో జాతర కవరేజీ నిర్వహించిందని జిల్లాలోని వివిధ పర్యాటక ప్రదేశాలపై ఫొటో ఎగ్జిబిషన్ ఆకట్టుకున్నాయన్నారు. జాతర విజయవంతంగా నిర్వహించడంలో అధికారులతో పాటు భక్తులు సహకరించారని అన్నారు. ఈ సందర్భంగా అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ఐదు రోజులపాటు పెద్దగట్టుకు కులమతాలకు అతీతంగా జనజాతర

- సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా పెద్దగట్టు
- బేరిల చప్పులతో, శివ సత్తుల విన్యాసాలతో, ఓలింగా నామ స్మరణతో మొక్కులు చెల్లించుకున్న భక్తులు..

సూర్యాపేట,విశాలభారతి:
సూర్యాపేట జిల్లా చివ్వేంల మండలం దురాజ్ పల్లిలో మాఘ మాసంలో ఐదు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగిన పెద్దగట్టు జాతరకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్,మధ్యప్రదేశ్, ఒడిశా, చత్తిస్ ఘడ్ రాష్ట్రాల నుండి కులమతాలకు అతితంగా ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు, మొక్కులు చెల్లించుకున్నారు.



**దేవతమూర్తులతో కూడిన దేవరపెట్టే .**
జాతరలో అత్యంత కీలకమైన ఘట్టం కేసారం నుండి దేవరపెట్టె తరలింపు.దీనినే అందనం పెట్టె, అందనపు సౌడమ్మ పెట్టె, లింగమంతుల స్వామి చౌడమ్మ పెట్టె అని పిలుస్తారు.మహబుబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చీకటాయపాలెం గ్రామానికి చెందిన బైకాని వంశస్థుల ఆధ్వర్యంలో సంప్రదాయ పద్ధతిలో తంతు జరిపించారు. ఈ దేవరపెట్టెలో యాదవులు ఆరాదించే 33 దేవతా గణం ఉంటారు. వారు చౌడమ్మ, గంగ, యలమంచమ్మ, ఆకుమంచమ్మ, మాణిక్యమ్మ 5 గురు రాజులు, 5 చెంచులు భూమి నేడు, భూసాని వినాయకుడు, బ్రహ్మ, వారావహతారం లింమంతుల స్వామి అంబారిపై పాపాణాక్షి నాగేంద్రుడు ఉంటారు.

**మొదటి రోజు దేవరపెట్టే తరలింపు....**
ఫిబ్రవరి 16 ఆదివారం అర్ధరాత్రి కేసారం గ్రామంలో దేవరపెట్టె తరలింపుకు ముందుగా మెంతబోయిన వంశస్థులకు చెందిన దేవరగుడిలో దేవర పెట్టెను అలంకరించారు. వీరు మెంతబోయిన, మున్న, గోర్ల వార్ల సహకారంతో దేవరపెట్టెకు పూజలు నిర్వహించారు. బైకానులు బేరీలు, డప్పు చప్పుళ్లతో కథానానం రూపంలో లింగమంతులు, చౌడమ్మలను ఆరాధిస్తూ మెంతబోయిన గోర్ల వంశీయులతో దీపారాధన చేసి పటిష్టమైన పోలీసు బందోబస్తు మధ్యన ఓ లింగా ఓ లింగా నామస్మరణతో పాదయాత్రగా పెద్దగట్టుకు చేరుకొని సంప్రదాయం ప్రకారం యాదవుల హక్కుదారులైన మున్న, మెంతబోయిన వంశానికి చెందిన ప్రతిమ ఇంటి నుంచి మహిళలు మంద గంపలను మోసుకుంటూ జాతరకు బయలుదేరినారు. వీరు దేవరపెట్టె ఊరేగింపుతో పాటు గంపలను ఎత్తుకొని వచ్చి లింగమంతుల స్వామి చౌడమ్మ దేవాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. వీరు పూజలు నిర్వహించిన తర్వాతనే మిగతా కులాలకు చెందిన భక్తులు గంపల ప్రదర్శనలు చేశారు.

**రెండవరోజు చౌడమ్మ తల్లికి బోనం సమర్పణ...**
యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి వారి జాతరలో రెండో రోజు చౌడమ్మ తల్లికి భక్తులు సాంప్రదాయరీతిలో బోనాలను అత్యంత వైభవంతో సమర్పించారు.ప్రభుత్వం సూచనల మేరకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశానుసారం పెద్దగట్టు జాతర నేపథ్యంలో తెలంగాణ తోపాటు పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్,ఛతీస్ ఘడ్, ఒడిస్సా, మధ్యప్రదేశ్ లకు చెందిన ప్రజలు కుల మతాలకు అతీతంగా శివసత్తుల నృత్యాలతో,పూలు పసుపు, కుంకుమతో పూజించిన గంపలతో,డప్పు దరువుల శబ్దాలకు నృత్యలు చేస్తూ ,ఓలింగా నామస్మరణాలతో స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు.

**మూడవ రోజు కన్నుల పండుగగా జరిగిన చంద్రపట్నం..**
శ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరలో భాగంగా మూడవరోజైన మంగళవారం చంద్రపట్నం కార్యక్రమం కన్నుల పండుగగా కొనసాగింది.పసుపు కుంకుమలతో అలంకరించి పంచవర్ణములతో వేసిన చంద్రపట్నం పై దక్షిణం దిక్కున లింగమంతుల స్వామి వారిని, ఉత్తరం దిక్కున మాణిక్యమ్మ దేవి ని కూర్చోబెట్టి కళ్యాణం జరిగే కార్యక్రమంలో భాగంగా యాదవ పూజర్లు శ్రీ లింగమంతుల స్వామి కళ్యాణం కథ ను, శ్రీ కృష్ణుడి చరిత్ర పై పాటలు పాడుతూ అంగరంగ వైభవంగా జరిపించారు.

**నాల్గవ రోజు నెలవారం....**
**దేవరపెట్టే కేసారం తరలింపు.**
శ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి వారి ఐదు రోజుల జాతర లో భాగంగా నాల్గవ రోజు నెలవార పట్నం మీద శ్రీ లింగమంతుల స్వామి, చౌడేశ్వరి అమ్మవారికి సంప్రదాయ పద్దతిలో మెంతేబోయిన వెంకన్న, మున్నా సందీప్ బోనం ఎత్తుకొన్ని చెల్లించారు. తదుపరి అమ్మవారికి నైవేద్యంను యాదవ పూజార్లు సమర్పించారు.స్వామి వారికి నాలుగు రోజులుగా
లక్షలాది మంది భక్తులు చెల్లించుకున్నారని వారికి దిష్టి తగలకుండా చౌడేశ్వరి అమ్మ వారి ముందు జంతుపూజ చేయటంతో నెలవారీ ఘట్టం ముగిసింది. తదుపరి దేవరపెట్టెను దురాజ్ పల్లి నుండి శివ సత్తుల విన్యాసాలతో,బేరిల చప్పులత్తో,ఓలింగా... నామస్మరణాలతో యాదవ పూజారులు కేసారంకు తరలించారు.

**ఐదవ రోజు మకరతోరణాలు ఊరేగింపు....**
చివరిరోజు సూర్యాపేట పట్టణంలో యాదవ పెద్దలు మకర తొరణాలు ఊరేగించి వారి ఇంటి వద్దకు తీసుకెళ్లారు. ఖాసీంపేట యాదవ్ హక్కు దారులు పసిడి కుండలను తమాగ్రామానికి తరలించడటంతో ఐదు రోజుల పాటు జరిగిన జాతర ముగిసింది.




## మల్క కొమురయ్యకే మా ఓటు :- టీఎస్టీసీఈఏ

కరీంనగర్,విశాలభారతి:కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్క కొమురయ్యేకే తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకుంటామని టీఎస్టీసీఈఏ ప్రకటించింది. ఈ మేరకు కరీంనగర్ లో అధ్యాపకులతో తెలంగాణ స్కూల్స్ టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టీఎస్టీసీఈఏ) రాష్ట్ర అధ్యక్షుడు అయినేని. సంతోష్‌కుమార్ కలిసి మాట్లాడారు. అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మల్క కొమరయ్య కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కచ్చితంగా తామూ వారికే ఓటు వేస్తామని అధ్యాపకులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

## cinema updates



# డాకు ఓటీటీలో ఆ సీన్స్ ను తీసేశారా?

టాలీవుడ్ సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ నటించిన లేటెస్ట్ మూవీ డాకు మహారాజ్ రీసెంట్ గా థియేటర్లలో రిలీజ్ అయిన విషయం తెలిసిందే. హై ఓల్టేజ్ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ గా బాబీ కొల్లి తెరకెక్కించిన ఆ సినిమా.. సంక్రాంతికి కానుకగా జనవరి 12వ తేదీన రిలీజ్ అయ్యి బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబట్టింది.అయితే థియేటర్లలో సందడి చేసిన డాకు మహారాజ్ మూవీ.. మరికొద్ది గంటల్లో ఓటీటీలోకి రానుంది. ఫిబ్రవరి 21వ తేదీ నుంచి స్ట్రీమింగ్ చేస్తున్నట్లు ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్ ఫ్లిక్స్ కొద్ది రోజుల క్రితం ప్రకటించింది. ఆ సమయంలో అనగనగా ఒక రోజు.. అంటూ రాసుకొచ్చి ఒక స్పెషల్ పోస్టర్ ను రిలీజ్ చేసింది.కానీ అందులో బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా మిస్ అయింది. సినిమాలో కీలక పాత్ర పోషించి, దబిడి దిబిడి సాంగ్ తో ఉర్రూతలూగించిన ఊర్వశి ఫోటో పోస్టర్ లో లేకపోవడంపై అనేక మంది నెటిజన్లు స్పందించారు. కొందరు అసహనం వ్యక్తం చేశారు. ఇంకొందరు కామెడీగా క్వశ్చన్ చేశారు. దీంతో నెట్ ఫ్లిక్స్ రెస్పాండ్ అయింది.క్యాస్టింగ్ అందరి పిక్స్ ను స్లైడ్స్ రూపంలో పోస్ట్ చేసింది. అందులో ఊర్వశి పిక్ రెండు సార్లు ఉంది. అయితే కొద్ది రోజులుగా నెట్ ఫ్లిక్స్.. సినిమాలో ఊర్వశి ఉన్న సీన్స్ ను తొలగించిందని జోరుగా ప్రచారం సాగుతోంది. ఓటీటీ వెర్షన్ లో ఆమె ఉన్న సీన్స్ తోపాటు సాంగ్ ఉండదని ఊహాగానాలు తెగ చక్కర్లు కొడుతున్నాయి.అయితే అందులో ఎలాంటి నిజం లేదని ఇప్పుడు తెలుస్తోంది. థియేట్రికల్ వెర్షన్ నే నెట్ ఫ్లిక్స్ స్ట్రీమింగ్ చేయనుందని సమాచారం. సోషల్ మీడియాలో వస్తున్న ఊహాగానాలు నిరాధారమైనవని సమాచారం. నెట్‌ఫ్లిక్స్ మూవీ ఒరిజినల్ థియేట్రికల్ కట్‌కు కట్టుబడి ఉందని వినికిడి. దీంతో ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇక సినిమా విషయానికొస్తే.. బాబీ కొల్లి దర్శకత్వం వహించిన డాకు మహారాజ్ లో ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, చాందినీ చౌదరి, ప్రదీప్ రావత్, సచిన్ ఖేడేకర్, షైన్ టామ్ చాకో, విశ్వంత్ దుడ్డుంపూడి, ఆడుకలం నరేన్, రవి కిషన్, కీలక పాత్రల్లో నటించారు. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య గ్రాండ్ గా నిర్మించారు. మరి ఓటీటీలో డాకు మహారాజ్ ఎలాంటి రెస్పాన్స్ అందుకుంటుందో చూడాలి.

# క్షమించండి నా సినిమాల్లో అసభ్యత ఉండదు



తన నటన, దర్శకత్వంతో మల్టీ టాలెంటెడ్ హీరోగా పేరు తెచ్చుకున్నాడు విశ్వక్ సేన్. సినిమా సినిమాకీ భిన్న కథలను ఎంచుకుంటూ, కొత్త కొత్త ప్రయోగాలు చేస్తూ కెరీర్ లో ముందుకెళ్తున్న మాస్ కా దాస్ విశ్వక్ సేన్ రీసెంట్ గా లైలా సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. రామ్ నారాయణ్ దర్శకత్వం వహించిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయింది. షైన్ స్క్రీన్స్ బ్యానర్ లో సాహు గారపాటి నిర్మించిన ఈ సినిమాలో విశ్వక్ లేడీ గెటప్ లో కనిపించాడు. తీరా సినిమా థియేటర్లలోకి వచ్చాక లైలా సినిమా చూసిన ప్రతీ ఒక్కరూ ఆ సినిమా గురించి తిట్టే వాళ్లే. విశ్వక్ కెరీర్లోనే లైలా బిగ్గెస్ట్ డిజాస్టర్ మూవీ అని, అసలు ఇలాంటి అసభ్యకర సినిమాను ఎలా తీశావని సోషల్ మీడియాలో అందరూ విశ్వక్ పై మండిపడ్డారు కూడా. లైలా సినిమా అందరినీ నిరాశకు గురి చేసిన నేపథ్యంలో హీరో విశ్వక్ సేన్ అభిమానులకు ఓ బహిరంగ లేఖ రాశాడు. ఇటీవల "నా సినిమాలు అందరూ కోరుకున్న స్థాయికి చేరుకోలేకపోయాయి. నా చివరి సినిమాకు వచ్చిన నిర్మాణాత్మక విమర్శను పూర్తిగా అంగీకరిస్తున్నాను. నన్ను నమ్మి, నా ప్రయాణాన్ని మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ.. నా అభిమానులకు, నాపై ఆశీర్వాదంగా నిలిచినవారికి హృదయపూర్వక క్షమాపణలు. నా ప్రాధాన్యం ఎప్పుడూ కొత్తదనం తీసుకురావడమే, కానీ ఆ ప్రయత్నంలో మీ అభిప్రాయాలను నేను గౌరవిస్తున్నాను. ఇక పై, నా ప్రతి సినిమా క్లాస్ లేదా మాస్ అయినా సరే, అసభ్యత ఉండదు" అని విశ్వక్ రాసుకొచ్చాడు. ాంతో పాటూ "నేను ఒక చెడు సినిమా తీస్తే, నన్ను విమర్శించే హక్కు పూర్తిగా మీకు ఉంది. ఎందుకంటే, నా ప్రయాణంలో ఎవ్వరూ లేని సమయంలో నన్ను ప్రేమతో ముందుకు నడిపించింది మీరు. నా కెరీర్ ప్రారంభం నుంచి నేను ఎంచుకున్న కథలను మీరు ఎంతగా ప్రేమించారో తెలుసు. ఇక పై కేవలం సినిమా మాత్రమే కాదు, నా ప్రతి సన్నివేశం కూడా మీ మనసుకు తగిలేలా ఉండాలని నిర్ణయించుకున్నాను. అంతే కాకుండా, నా మీద విశ్వాసం ఉంచిన ప్రొడ్యూసర్స్, డిస్ట్రిబ్యూటర్స్ అందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని విశ్వక్ తన మనసులోని భావాలను లెటర్ ద్వారా పంచుకున్నాడు. విశ్వక్ రాసిన ఆ లెటర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

# అసలు నటి అవాలనుకోలేదు



అందం, అభినయంతో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది తెలుగమ్మాయి రీతూ వర్మ. గతేడాది శ్వాగ్ సినిమాతో ప్రేక్షకులను పలకరించిన రీతూ వర్మ ఇప్పుడు మజాకా సినిమాతో మరోసారి ఆడియన్స్ ముందుకు రాబోతుంది. సందీప్ కిషన్ హీరోగా రీతూ వర్మ నటించిన మజాకా సినిమా ఈ నెల 26న రిలీజ్ కానుంది. త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో ఈ సినిమా రూపొందింది.మజాకా ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొంటున్న రీతూ వర్మ రీసెంట్ గా మీడియాతో మాట్లాడుతూ కొన్ని ఆసక్తికర విషయాలను షేర్ చేసుకుంది. మజాకా కథ ఎంతో ఎంటర్టైనింగ్ గా అనిపించిందని, స్టోరీ విన్నంతసేపు నవ్వుతూనే ఉన్నానని చెప్పిన రీతూ, ఈ సినిమాలో తన పాత్రకు ఎంతో ప్రాధాన్యముందని చెప్పింది. మజాకాలో బలమైన భావోద్వేగాలున్నాయని, సినిమాలో సందీప్, తన లవ్ స్టోరీతో పాటూ రావు రమేష్, అన్షు లవ్ ట్రాక్ కు కూడా ఎంతో ప్రాధాన్యత ఉంటుందని, తండ్రీ కొడుకుల మధ్య ఉన్న బాండింగ్ సినిమాకు కీలకంగా నిలవనుందని చెప్పింది. మజాకాలో లాంటి కొత్త తరహా పాత్ర తానెప్పుడూ చేయలేదని, అందరికీ ఆ పాత్ర చాలా నచ్చుతుందని తెలిపింది. ఈ సినిమా సెకండాఫ్ లో తనకు రావు రమేష్ కు మధ్య ఉండే సింగిల్ టేక్ సీన్ గురించి మాట్లాడుతూ, ఆ సీన్ ను చాలా బాగా చేశానని రావు రమేష్ ఫోన్ చేసి మరీ అభినందించారని, ఆ విషయాన్ని తానెప్పటికీ మర్చిపోలేనని తెలిపింది. తన కెరీర్ విషయంలో రీతూ చాలా హ్యాపీగా ఉన్నానని, అసలు తాను నటి అవాలనుకోలేదని, అయినప్పటికీ తానింత దూరం వచ్చి ఇన్నేళ్లుగా ఇండస్ట్రీలో ఉంటున్నానని, అది తనకెంతో సంతృప్తినిస్తోందని రీతూ చెప్తోంది.నటిగా పలు మంచి సినిమాల్లో భాగమైనందుకు ఆనందపడుతున్న రీతూకి యాక్షన్ బేస్డ్ రోల్స్ చేయాలనున్నట్టు తెలిపింది. కామెడీ సినిమాలంటే కూడా ఇష్టమని అందుకే మజాకా సినిమా ఒప్పుకున్నట్టు చెప్పింది. ఎప్పటికైనా ఫుల్ లెంగ్త్ పీరియాడిక్ మూవీ చేయాలనుందని చెప్పిన రీతూ, ప్రస్తుతం తెలుగులో ఓ మల్టీస్టారర్ ప్రాజెక్టు కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు వెల్లడించింది. అది కాకుండా శ్రీకారం డైరెక్టర్ కిశోర్ దర్శకత్వంలో చేసిన ఓ వెబ్‌సిరీస్ త్వరలోనే రిలీజ్ కానున్నట్టు అమ్మడు తెలిపింది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.